ప్రజాశక్తి
గురువారం 23 నవంబర్ 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

# జల్లుతోనే సరి..వర్షమేదీ.?

- బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం
- రెండు రోజులుగా మారిన వాతావరణం

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

వర్షం కోసం ఇప్పుడు అందరూ ఎదురుచూస్తున్నారు. రబీకి ఈ సమయంలో వర్షం ఎంతో ఉపయోగకరం. ఇప్పటికే సాగు చేసిన పంటలకు, వేయాల్సిన పైర్లకు ఎంతో మేలు చేస్తుంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల రెండు రోజులుగా వాతావరణం మారిపోయింది. ఆకాశం బాగా మబ్బుపట్టింది. చలిగాలులు పెరిగాయి. మేఘాలు కమ్ముకున్నా.. అప్పుడప్పుడూ జల్లు తప్ప వర్షం మాత్రం కురవడం లేదు. పలు చోట్ల స్వల్ప జల్లులు కురుస్తున్నాయి. రైతులు మాత్రం తుపాను వస్తేనే మనకు వర్షం అంటున్నారు. ఇప్పుడు సరైన సమయంలో ఏర్పడిన అల్పపీడనంపై అందరూ దృష్టి సారించారు. వాతావరణ శాఖ కూడా దక్షిణకోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ప్రస్తుతం పొగాకు నాట్లు వేస్తున్నారు. ట్యాంకర్లతో నీటిని తెచ్చి పాదులను తడిపి మొక్కలు నాటుతున్నారు. ఇప్పటికే వేసిన మొక్కలకు నీరు అవసరం ఉంది. రబీలో ఇప్పటికీ 20 శాతం మించి పంటల సాగు లేదు. ఇప్పుడు వర్షాలు కురిస్తే ఖరీఫ్‌లో వేసిన పంటలకూ ఊపిరి పోయనుంది. రబీలో సాగయ్యే పంటలకు సానుకూలంగా మారుతుంది. పొలాలన్నీ దున్నిపెట్టారు. విత్తనాలు, మొక్కలు సిద్ధం చేశారు. నీళ్ల లేక మిర్చి, పత్తి, కంది వంటివి ఎండుముఖం పట్టాయి. మిర్చిపై రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారు. వానపైనే ఆశలు పెట్టుకున్నారు. వాతావరణ పరిస్థితి చూస్తే వర్షం కురుస్తుందనే అనుకుంటున్నారు. ఓ మోస్తరు జల్లు కురిస్తే బయట పడతామని రైతులు భావిస్తున్నారు.

### సిపిఎం ఆధ్వర్యంలో..

## నేడు భూఆక్రమణలపై రౌండ్‌టేబుల్ సమావేశం

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

ఒంగోలు నగరంలో నకిలీ స్టాంపులు, భూ కుంభకోణాలు, భూ కబ్జాలు, భూ ఆక్రమణలను అరికట్టాలని, వాటి వెనుక ఉన్న రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10.30గంటలకు స్థానిక సుందరయ్యభవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నగర కార్యదర్శి జి రమేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. బాధితులు పాల్గొని వారి సమస్యలను తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

### గోదాములు లేక..

# పంటను నిల్వ చేయలేక..

- రైతులకు అందుబాటులో లేని గోడౌన్లు
- అన్నదాతల దరిచేరని రైతుబంధు పథకం
- వచ్చినకాడికి పంటను తెగ నమ్ముకుంటున్న రైతులు



బాపట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

**జిల్లాలో రైతులు తాము పండించిన పంటలను ధర వచ్చే వరకు నిల్వ ఉంచుకొనేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాముల్లో ధాన్యం నిల్వ ఉంచుకొనేవాళ్లు.. ఇందుకు రైతుబంధు పథకం కొంత మేర రైతులకు ఉపయోగకరంగా ఉండేది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుబంధు పథకం సామాన్య రైతులకు అందని పరిస్థితి ఏర్పడింది. రైతుల అవసరాలకు సరిపడా గోదాములు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.**

జిల్లాలో ఖరీఫ్, రబీలో సాధారణంగా రెండున్నర లక్షల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగవుతాయి. ఇందులో ఒక్క వరి పైరు వరకు రెండు సీజన్లలో కలిపి లక్షా 20 వేల హెక్టార్ల వరకు సాగవుతుంది. ధాన్యం దిగుబడి వచ్చి పంట నూర్పిడి జరిగే డిసెంబర్ నాటికి ధాన్యం ధర చాలా తక్కువగా ఉంటుంది. గత ఖరీఫ్ కోతల నాటికి బిపిటి రకం 75 కిలోల ధాన్యం ధర రూ.1300గా ఉంది. ఇప్పుడు అదే ధాన్యం ధర రూ.2700 వరకు ఉంది. రైతుల్లో అత్యధికులు సన్న, చిన్నకారు రైతులు బ్యాంకుల నుంచి సక్రమంగా పంట రుణాలు వచ్చే పరిస్థితులు లేనందున రైతులు ఎరువుల షాపుల యజమానులు లేదా ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల వద్ద అప్పు తెచ్చి పంటల సాగు చేస్తున్నారు. పంటల సాగుకు తెచ్చిన అప్పుల కారణంగా రైతులు ధాన్యాన్ని కల్లాల్లోనే తెగనమ్ముకోవాల్సిన పరిస్థితులు ఉంటున్నాయి. గతంలో అమలులో ఉన్న రైతు బంధు పథకం ద్వారా ధాన్యాన్ని గోదాముల్లో పెట్టుకొని రైతులకు ఆరు నెలల వరకు వడ్డీ లేని రుణం ఇచ్చేవారు. ఒక్కో రైతుకు రూ.2 లక్షల వరకు రుణం అందేది. రైతులు ఈ రుణంతో పంటల సాగు కోసం తెచ్చిన అప్పులను ముందుగా తీర్చుకొని ధాన్యానికి మంచి ధర పలికే సమయంలో అమ్ముకునే వారు. కానీ వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా రైతులు తమ ధాన్యాన్ని గోదాముల్లో నిల్వ ఉంచుకునే అవకాశం ఉండటం లేదు. రైతులు ఎవరైనా రైతుబంధు పథకం ద్వారా తమ ధాన్యాన్ని గోదాముల్లో ఉంచి రుణం పొందుదామంటే అవి మంజూరు కావడం లేదు. ధాన్యం నిల్వ ఉంచి రుణం పొందేందుకు కూడా సిఎఫ్ఎంఎస్ ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల ▶ 2లో

# అప్పుల్లేని పాలన చేసిందెవరు.?

- ఒంగోలులో ఇళ్ల పట్టాలిచ్చాకే పోటీ చేస్తా..
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- వైసిపి సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతం




బస్సు యాత్ర సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతున్న బాలినేని, హాజరైన జనం

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని, అప్పులు చేయకుండా ఏ ప్రభుత్వం పరిపాలన చేసిందని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు అప్పులు చేయలేదా..? అని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం కూడా అప్పులు చేస్తోందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెసుపార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర బుధవారం ఒంగోలు నగరంలో జరిగింది. ఈ యాత్రకు ఒంగోలు నియోజకవర్గానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేకించి మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా యాత్ర కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ నుంచి ప్రారంభమైంది. సాంప్రదాయ నృత్యాలు, కోలాటాలు, చెక్క భజనలు, వివిధ కళారూపాలు యాత్రలో ప్రదర్శన ఆకర్షణగా నిలిచాయి. వైసిపి ప్రభుత్వ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకోసం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించి శకటాలను ప్రదర్శనలో ఉంచారు. ప్రదర్శనకు అగ్రభాగాన వైసిపి ఐదు జిల్లాల కో ఆర్డినేటర్, ఎంపీ విజయసాయిరెడ్డి, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు నడిచారు. ఫ్లైఓవర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన అద్దంకి బస్టాండ్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహం వరకు కొనసాగింది. అక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించారు. సభ ప్రారంభంలో చిన్నపాటి వర్షం పడినప్పటికీ వర్షంలోనే బహిరంగ సభ నిర్వహించారు. సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరు కావడంతో సభలో పాల్గొన్న వైసిపి నేతలంతా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని పొగడ్తలతో ముంచెత్తారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు నుంచి డబుల్ హ్యాట్రిక్ కొడతారని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. అద్దంకి ▶ 3లో



తెగులు సోకిన మినుము పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

# మినుముకు పల్లాకు తెగులు

- దిగుబడి తగ్గే అవకాశం
- ఆందోళనలో రైతులు

**ప్రజాశక్తి-భట్టిప్రోలు**

ఈ ఏడాది రబీ ఆరంభానికి ముందే మెట్ట ప్రాంత రైతులు సాగుచేసిన మినుము పంటకు పల్లాకు తెగులు సోకింది. భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లోని లంక గ్రామాలతో పాటు గోరిగపూడి, ఓలేరు, కన్నె గంటివారిపాలెం, పెదపులివరు, వెల్లటూరు గ్రామాలలోని మెట్ట పొలాలలో రైతులు మినుము సాగు చేశారు. ప్రస్తుతం పైరు పూత, పిందే దశలో ఉండగా పల్లాకు తెగులుతో ఆకులు పసుపు రంగులోకి మారి మొక్క మొద్దుబారిపోయి కాయలు కాసే పరిస్థితి లేకుండా పోయింది. దీని వల్ల దిగుబడులు పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. గత నాలుగైదేళ్లుగా మినుము, పెసర పంటకు పల్లాగ తెగులు సోకటం లేదని, దీని కారణంగా రైతులు అధిక మొత్తంలో మినుము పంటను సాగు చేసినట్లు రైతులు చెబుతున్నారు. ఇప్పటికే విత్తనాలు, పురుగు మందులతో కలిపి ఎకరాకు రూ.10 వేల నుండి రూ.15 వేల వరకు ఖర్చయిందని, పల్లాకు తెగులు కారణంగా దిగుబడులు తగ్గిపోతే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రబీకి కూడా మినుము, పెసర సాగే..**

ఈ ఏడాది వర్షాభావ కారణంగా నదులలో నీరు లేనందున రబీ సాగుకు అధిక శాతం రైతులు మినుము, పెసర పంటను సాగు చేసేందుకే మక్కువ చూపుతున్నారు. గతంలో సాగుచేసిన మినుము, పెసరకు పల్లాకు తెగులు సోకటంతో రైతులు తీవ్ర నష్టాలకు గురై జొన్న, మొక్కజొన్న పంటల వైపు మొగ్గు చూపారు. ఆ సమయంలో ఎంతో కొంత సాగునీరు కూడా విడుదల ▶ 2లో

# పంటను నిల్వ చేయలేక..

**(మొదటిపేజీ తరువాయి)**

చేస్తుంది. కానీ మార్కెట్ కమిటీలకు సిఎఫ్ఎంఎస్ ద్వారా రుణ మొత్తాలు రావడం లేదు. దీంతో రైతులు తమ ధాన్యాన్ని గోదాముల్లో ఉంచి రుణం పొందే వీలులేకపోతోంది. ఎలాంటి రుణం అందకపోయినా ఆర్థిక స్తోమత ఉన్న పెద్ద రైతులు, రైతుల పేరుతో వ్యాపారులు గోదాముల్లో ధాన్యం ఉంచుకొని ధర ఉన్నప్పుడు బయటకు తెచ్చి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.

జిల్లాలో బాపట్ల, చీరాల, అద్దంకి, సంతమాగులూరు, పర్చూరు, వేమూరు, రేపల్లె, కూచినపూడిల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాములు ఉన్నాయి. ఈ గోదాముల సామర్థ్యం 66 వేల మెట్రిక్ టన్నులుగా చెబుతున్నారు. కానీ జిల్లాలో ఒక్క ఖరీఫ్‌లోనే రాష్ట్రప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా 74 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొననున్నట్లు ప్రకటించారు. అంటే రైతులు తాము పండించిన పంటను వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాముల్లో నిల్వ ఉంచుకోవాలంటే ఉన్న నిల్వ సామర్థ్యం ఏమాత్రం సరిపోదని తెలుస్తోంది. జిల్లాలో గోదాములు ఖాళీగా లేవని చెబుతున్నారు. అన్నింటిలోనూ ధాన్యం లేదా ఎన్నికలకు సంబంధించిన ఈవీఎం సామాగ్రి ఉన్నాయి. ఈ కారణంగా రైతులు తమ ఉత్పత్తులను నిల్వ ఉంచుకునే వీలు ఉండటం లేదు. గోదాములు, రైతుబంధు పథకం అందుబాటులో లేక రైతులు తక్కువ ధరలకే ధాన్యం విక్రయించి నష్టపోతున్నారు. జిల్లాలో ఉన్న ఎనిమిది మార్కెట్‌యార్డులకు అనుబంధంగా నూతనంగా కొత్త గోదాములు నిర్మించాలన్న ప్రతిపాదనలు అమలుకు నోచుకోలేదు. రైతుల అవసరాలకు అనుగుణంగా వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు రైతుబంధు ద్వారా తక్షణమే రుణాలు విడుదల చేయాలని, జిల్లాలోని రైతాంగ అవసరాలకు అనుగుణంగా నూతన గోదాములు నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

## మినుముకు పల్లాకు తెగులు

**(మొదటిపేజీ తరువాయి)**

కావడంతో రైతులకు కొంత మేర ఊరట లభించింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో అనేక ప్రాంతాలకు సాగునీరు పూర్తి స్థాయిలో అందలేదు. దీంతో రబీలోనూ జొన్న, మొక్కజొన్న పంట వేస్తే నీరు అందే పరిస్థితి లేదు. దీంతో రైతులు మినుము, పెసర సాగు కు సిద్ధపడుతున్నారు. ప్రస్తుతం సాగుచేసిన అపరాలకు పల్లాకు తెగులు తగిలి రైతులు నష్ట పోతున్నారు.

**అధికారుల పరిశీలన**

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సాగు చేసిన మినుము, పెసర పంటకు పల్లాకు తెగులు సోకడంతో వ్యవసాయ అధికారి మీరయ్య గురువారం పరిశీలించారు. పల్లాకు తెగులు కారణంగా దిగుబడుల్లో వ్యత్యాసం వస్తుందని తెలిపారు. దీని నివారణకు 100గ్రాముల ఇసిటామీ ప్రైడ్ లేదా 100గ్రాములు తయోమి టాక్సిన్ వారం నుండి పది రోజుల్లోపు ఈ రెండు మందులు మార్చి మార్చి పిచికారీ చేయాలని సూచించారు.

---

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో**
**ఒంగోలు**
**జి.డబ్ల్యు.ఓ.పి:32/2023**

బిట్వీన్
పత్తిపాటి శ్రీవిద్య ....పిటీషనర్
వర్సెస్
పత్తిపాటి శ్రీనివాసరావు ...రెస్పాండెంట్

**జనరల్ నోటీసు**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబర్ కేసులో పిటిషనరు అయిన పత్తిపాటి శ్రీవిద్య తన మైనరు కుమార్తెలైన పత్తిపాటి రత్నవాణి మరియు పత్తిపాటి నీతు చంద్రలకు చెందిన షెడ్యూలుదాఖలా ఆస్తులను వారి చదువులు మరియు ఇతర అవసరములు తీర్చుటకు అమ్మదలచి వారు మైనర్లు అయినందున పై కోర్టు వారి అనుమతి కోసం సదరు కేసు వేసి యున్నారు. ఈ విషయమై ఎవరికైననూ ఎట్టి ఆక్షేపణలు ఉన్నయెడల తేది 01-12-2023 న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ జేయగలరు

**// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//**

ఇట్లు
**N.శ్రీనివాస్ ప్రసాద్**
**బి.అలేఖ్య**
**న్యాయవాదులు**
**ఒంగోలు**

---

ప్రకటన
**మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు**
**ఓ.యస్.నెం. 81/2018**

బిట్వీన్:
గుంటూరు వెంకట నాగ సుధాకర్ ...వాది
వర్సెస్
శ్రీరామ్ రామరావు (డైడ్) మరియు 7గురు ఇతరులు
**డి7:** శ్రీరామ్ కోటేశ్వరమ్మ భర్త నాగేశ్వర రావు, వయస్సు:68 సం॥, గృహిణి, నివాసం:నాగండ్ల గ్రామం, ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా.
...ప్రతివాదులు

పై నంబరు గల దావాలో మీరు ప్రతివాదులు అయి వున్నారు. శ్రీకోర్టు వారి నుండి ఎన్ని పర్యాయమలు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకముగా మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కేసు తేది:30-11-2023వ తేదీన వాయిదా ఉన్నదని తెలియజేయడమైనది. కావున వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషములకు శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేసుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున వాయిదా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

**(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)**

వాయిదా తేది:30-11-2023

**బి.కోటేశ్వరావు,**
**వాది తరపు న్యాయవాది, చిలకలూరిపేట.**

---

**మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో**
**OS No : 223/2021**

Between:-
షేక్ ఫర్జానా బేగం .... వాది
మరియు
నక్కల సహదేవుడు(died) & ఇ//లు ...ప్రతివాదులు

To
1) నక్కల పద్మావతి, W/o.(late) సహదేవుడు
H-No: 16-136, కారంచేడు గ్రామం,
పర్చూరు D.M.C
2) బూరల భార్గవి, W/o నాగరాజు
Door no12-5-26/2A, విజయలక్ష్మిపురం
చదలవాడ వీధి ,బాపట్ల ,బాపట్ల జిల్లా
3) ఎలికా స్రవంతి, W/o సాంబశివరావు,
H-NO 16-136, కారంచేడు, పర్చూరు D.M.C.

పై నెంబరు గల దావాలో మీకు కోర్టు వారు ఎన్ని మార్లు దావా సమన్లు జారీ చేసినా మీకు నోటీసులు ముట్టని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా ది:01-12-2023 కి మీకు నోటీసు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున వాయిదా రోజున మీరు కాని మీ తరపు లాయరు కానీ పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని.లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

**వాయిదా:- 01-12-2023**

**// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

ఇట్లు
**తెలనాకుల సురేష్‌బాబు**
**అడ్వకేట్**
**9-50, లైబ్రరీ స్ట్రీట్. పర్చూరు**
సెల్: **9440333262**

---

## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింటు అయిన బాపట్ల జిల్లా, కొరిశపాడు మండలం, పమిడి పాడు గ్రామ కాపురస్తుడు కొండపాటూరి వెంకట నాగ సాయి మనోజ్ కుమార్ తండ్రి వెంకట రమేష్ బాబు అను వారికి వారి తాతగారైన కొండ పాటూరి హనుమంతరావు తండ్రి రాఘవులు గారు తేది 25-02-2005వ సంవత్సరమున. అమ్మనబ్రోలు సబ్.రి. వారి ఆఫీసు, 3వ పుస్తకము డాక్యుమెంటు నెం. 8/2005గా వీలునామా రిజిష్టరు చేసియున్నారు. తేది: 31-10-2023వ తేదిన మా క్లయింటు అయిన కొండపాటూరి వెంకట సాయి మనోజ్ కుమార్, మేదరమెట్ల నుండి పమిడిపాడు ప్రయాణిస్తున్న సమయములో రావినూతల, పమిడిపాడు మధ్యలో పై తెలిపిన వీలునామా దస్తావేజు పోయినది. కనుక ఆ వీలునామా దొరికినవారు వెంటనే మాకు తెలియపరచి ఆ వీలునామా దస్తావేజును క్రింది అడ్రసులో అంద జేయవలసినదిగా మిక్కిలిగా ప్రార్థించు చున్నాము.

ఇట్లు
**జాగర్లమూడి సురేష్‌బాబు**
**అడ్వకేటు**
**డిస్ట్రిక్ట్ కోర్టు ఎదురు,**
**ఒంగోలు, ప్రకాశం జిల్లా.**
సెల్ : **9948050947**

---

**మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఓ.ఎస్.నెం.20/2023**

మారెడ్డి రంగారెడ్డి ...వాది
వర్సెస్
పాప శివకుమార్‌రెడ్డి .......ప్రతివాది

ప్రతివాది అడ్రస్:
పాపశివకుమార్‌రెడ్డి, తండ్రి కాశిరెడ్డి,
డోర్.నెం.2-181,చెర్లోదొనకొండ గ్రామం మరియు పోస్టు, అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున నీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలు యున్న యెడల తేది:27-11-2023 న ఉదయం 10.30గం॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించ బడును.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //**

వాయిదా తేది:**27.11.2023**
స్థలం: గిద్దలూరు — **పిడతల రాజశేఖరరెడ్డి**
తేది:**22.11.2023** — **వాది తరపు అడ్వకేట్,**
**గిద్దలూరు, ప్రకాశం జిల్లా.**
సెల్ నెం.**9948897433**

---

**మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఐఏ నెం.348/2022**
ఇన్
**ఐఏ నెం.125/2022**
ఇన్
**ఓ.ఎస్.నెం.104/2022**

వేమిరెడ్డి విజయకుమార్‌రెడ్డి ....పిటీషనర్/వాది
వర్సెస్
అద్దంకి సుబ్బరాయుడు డైడ్ హిజ్ ఎల్ఆర్ఎస్
అద్దంకి లక్ష్మమ్మ వగైరాలు
....రెస్పాండెంట్/ప్రతివాదులు

**5వ రెస్పాండెంట్ అడ్రస్:**
అద్దంకి శివకుమారి (R5), తండ్రి: లేట్ అద్దంకి సుబ్బరాయుడు, భర్త: గుడిపాటి రవి, రెడ్డికాలని, కొండ దగ్గర, కొంగలవీడు రోడ్డు,
గిద్దలూరు టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి నోటీసు పంపిన తీసుకోనందున నీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలు యున్న యెడల తేది:30-11-2023న ఉదయం 10.30గం॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించ బడును.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //**

వాయిదా తేది:**30.11.2023**
స్థలం: గిద్దలూరు — **పిడతల రాజశేఖరరెడ్డి**
తేది:**22.11.2023** — **వాది తరపు అడ్వకేట్,**
**గిద్దలూరు, ప్రకాశం జిల్లా.**
సెల్ నెం.**9948897433**

---

**పేపరు ప్రకటన**
**మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఓ.ఎస్.నెం.337/2023**

చీతిరాల సీతా రామాంజనేయులు ....వాది
వర్సెస్
సోమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ...... ప్రతివాది
**టు,**
**ప్రతివాది చిరునామా :**
సోమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తండ్రి వెంకటరెడ్డి,
వయస్సు:55సం॥లు, హిందూ,
వ్యాపారం, డోర్.నెం.8-17-128/డబ్ల్యు 2,
కాశిరెడ్డినాయన నగర్,గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని ప్రతివాదులు దావా పరిహారం రాగోరి మీపై దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పైకోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 29.11.2023 వ తేదినయున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని మీరు పై కోర్టులో హాజరై నీ క్షేపణలుంటే తెలుపుకొన వల యును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //**

స్థలం : గిద్దలూరు — **శ్రీ డి.సిద్దయ్య**
తేది:**22.11.2023** — **వాది తరపు అడ్వకేట్,**
**గిద్దలూరు, ప్రకాశం జిల్లా.**
సెల్ నెం.**8897214930**

---

**మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఐఏ.నెం.61/2023**
ఇన్
**ఓ.ఎస్.నెం.20/2023**

మారెడ్డి రంగారెడ్డి ......పిటీషనర్/వాది
వర్సెస్
పాప శివకుమార్‌రెడ్డి .......రెస్పాండెంట్/ప్రతివాది

రెస్పాండెంట్ల అడ్రస్:
పాపశివకుమార్‌రెడ్డి, తండ్రి కాశిరెడ్డి,
డోర్.నెం.2-181,చెర్లోదొనకొండ గ్రామం మరియు పోస్టు, అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి నోటీసు పంపిన తీసుకోనందున నీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలు యున్న యెడల తేది:27-11-2023న ఉదయం 10.30గం॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించ బడును.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //**

వాయిదా తేది:**27.11.2023**
స్థలం: గిద్దలూరు — **పిడతల రాజశేఖరరెడ్డి**
తేది:**22.11.2023** — **వాది తరపు అడ్వకేట్,**
**గిద్దలూరు, ప్రకాశం జిల్లా.**
సెల్ నెం.**9948897433**

---

**మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఓ.ఎస్.నెం.458/2022**

బొమ్మా గౌస్ వెంకటరాము .....వాది
ఎదిరి
నంద్యాల బ్రహ్మం(పోతి) ఆయన వారసులు
నంద్యాల ఈశ్వరమ్మ మరో ఇద్దరూ .... ప్రతివాదులు
టు,
నంద్యాల మనోహర్ ...... 3వ ప్రతివాది
తండ్రి లేట్ నంద్యాల బ్రహ్మం, ఇంటి నెం.5-12-113ఎ,చిన్నమసీదు రోడ్డు, గిద్దలూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో దావా మొత్తం, దావా ఖర్చులు, వడ్డీ వగైరాలు రాగోరి వాది నీ వగైరాల పైన దావాను దాఖలు చేసియున్నాడు. సదరు విషయమై నీకు ఏమైన ఆక్షేపణలు ఉండిన యడల తేది:29-11-2023వ తేది ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని నీకు తెలియ జేయడమైనది.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //**

స్థలం : గిద్దలూరు
తేది:**11-09-2023**

**శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు**
**శ్రీ ఉదయగిరి మల్లిఖార్జునరావు**
**వాదిపరం అడ్వకేట్లు, గిద్దలూరు.**
సెల్ నెం.**9866802375**

---

## పాసుబుక్ పోయినది

ప్రకాశం జిల్లా, దొనకొండ మండలం, పోలేపల్లి గ్రామపంచాయతీ, కందులవారిపల్లి గ్రామానికి చెందిన కందుల రామలక్ష్మమ్మ భర్త గాలిరెడ్డి, ఆలియాస్ గాలయ్యకు చెందిన ఖాతా నెంబర్ 291, సర్వే నెంబర్ 188-3, 1.5000 హెక్టార్లు గల పాస్ బుక్ కందులవారిపల్లి నుండి దొనకొండకు ఆటోలో వస్తుండగా కింద జారిపడిపోయినది. ఎవరికైనా దొరికినచో ఈకింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

**కందుల రామలక్ష్మమ్మ భర్త గాలి రెడ్డి,**
**అలియాస్ గాలయ్య,**
**కందుల వారి పల్లి గ్రామం, పోలేపల్లి పంచాయితీ,**
**దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా.**
సెల్ : **7993487366**

---

**మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఐఏ నెం.347/2022**
ఇన్
**ఓ.ఎస్.నెం.104/2022**

వేమిరెడ్డి విజయకుమార్‌రెడ్డి ...పిటీషనర్/వాది
వర్సెస్
అద్దంకి సుబ్బరాయుడు డైడ్ హిజ్ ఎల్ఆర్ఎస్
అద్దంకి లక్ష్మమ్మ వగైరాల ..రెస్పాండెంట్/ప్రతివాదులు

**5వ రెస్పాండెంట్ అడ్రస్:**
అద్దంకి శివకుమారి (R5), తండ్రి: లేట్ అద్దంకి సుబ్బరాయుడు, భర్త: గుడిపాటి రవి, రెడ్డికాలని, కొండ దగ్గర, కొంగలవీడు రోడ్డు,
గిద్దలూరు టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి నోటీసు పంపిన తీసుకోనందున నీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైన ఆక్షేపణలు యున్న యెడల తేది:30-11-2023న ఉదయం 10.30గం॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీపరోక్షమున తీర్మానించ బడును.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //**

వాయిదా తేది : **30.11.2023**
స్థలం: గిద్దలూరు — **పిడతల రాజశేఖరరెడ్డి**
తేది:**22.11.2023** — **వాది తరపు అడ్వకేట్,**
**గిద్దలూరు, ప్రకాశం జిల్లా.**
సెల్ నెం.**9948897433**

---

**మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**
**ఒంగోలు**
**IA No:18/2021**
ఇన్
**OS No:181/2018**

దామచర్ల ప్రసాద్ ....పిటిషనర్/వాది
వర్సెస్
రాయవరపు గురవయ్య (డైడ్) వురఫ్ ఆర్టిసి
గురవయ్య వగైరాలు ... రెస్పాండెంట్లు /ప్రతివాదులు

**నోటీసు**

To
R3)రాయవరపు (ధనియాల)శ్రీదేవి
తండ్రి రాయవరపు గురవయ్య భర్త
ధనియాల హరికృష్ణ
R4)రాయవరపు( గద్దె) సునీత
తండ్రి రాయవరపు గురవయ్య భర్త గద్దె చంద్రశేఖర్
R3,R4 ల డోర్ నెంబర్ 32-54-807
(పాత.డోర్ నెంబర్ 5-4-11/జి) వెంకటేశ్వర నగర్
1వలెను కర్నూల్‌రోడ్డు, ఒంగోలు -523002

వాది దామచర్ల ప్రసాద్ తనకు రావలసిన బాకీ కై ప్రతివాది రాయవరపు గురవయ్య పై దావా చేయగా దావా నిల్వలో సదరు గురవయ్య మరణించినందున వారి లీగల్ రెప్రెజంటేటివ్స్ (LRs) అయిన మీకు నోటీసులు పంపిననూ ముట్టనందున, మీ సోదరుడు రాయవరపు కొండలరావు మీ వివరములు చెప్పనందున, ఈపత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా తేది 07-12-2023న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు, మీరు గాని మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలుపు కోగలరు. లేని పక్షములో మీ పరోక్షమున విచారణ జరుగును.

**// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

ఒంగోలు
తేది : **22.11.2023**

ఇట్లు
**పత్తిపాటి రామమూర్తి**
**పిటిషనర్ తరపు న్యాయవాది**
**ఒంగోలు**
సెల్ : **9849335376**

## 'రాష్ట్రానికి జగనే కావాలి'

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

మండల పరిధిలోని గార్లదిన్నె గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటింటికీ తిరిగి ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మురళీ కృష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, వైసిపి మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు వెంకటరెడ్డి, సర్పంచి తిరుపతమ్మ, ఎంపిటిసి యద్దనపూడి మరియమ్మ, పంచాయతీ సెక్రటరీ సుబ్బయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** మండల పరిధిలోని చిన్నగుడిపాడులో రాష్ట్రానికి జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వల్లపునేని పవన్ కుమార్, వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపిపి జోగి వెంకట నారాయణ, మాజీ జడ్‌పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, దోర్నాల ఉప సర్పంచి రసూల్, నాయకులు జంకె సుబ్బారెడ్డి, వెంకిరెడ్డి పాల్గొన్నారు.

# మహిళా మార్ట్ సందర్శన

**ప్రజాశక్తి-మద్దిపాడు**

మద్దిపాడులోని మహిళా మార్ట్‌ను గుజరాత్ రాష్ట్రానికి చెందిన గ్రామీణ జీవనోపాధుల (ఎస్ఆర్ఎల్ఎం) బృందం బుధవారం సందర్శించారు. డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ల రవికుమార్ వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ విధి విధానాల గురించి గుజరాత్ బృందానికి వివరించారు. 13,500 మంది సభ్యుల భాగస్వాములు వాటా డబ్బులతో మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్ట్ ద్వారా వచ్చే ఆదాయంలో సభ్యులందరికీ హక్కు ఉంటుందని తెలిపారు. మహిళా మార్ట్‌లో స్వయం సహాయక సంఘం సభ్యులు కుటుంబాల నుంచి వచ్చిన జీవనోపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం గుజరాత్ బృందం ఇనమనమెల్లూరు గ్రామంలో పిఎంఇజిపి, పిఎం ఎఫ్ఎంఇ ద్వారా నెలకొల్పిన తేనె పరిశ్రమ, గానుగ ద్వారా నూనె తీసే యంత్రాలను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను సందర్శించారు. సచివాలయంలో ప్రజలకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సహాయక సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. రుణాలు ఏ విధంగా సద్వినియోగం చేసుకున్నారు? తిరిగి అప్పులు ఎలా చెల్లించారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ఎస్ఆర్ఎల్ఎం టీం సభ్యులు ఐఎఎస్ పుష్పలత, ఒండేశ్ సీన్స్ చూడ్సమా, నిమిషారాత్ వా, వీరేంద్ర బాసియ్య, మయూరి వాదియ, ఎస్‌సిఆర్‌పి డిజిఎం కె. కేశవ, ప్రకాశం జిల్లా బ్యాంకు లింకేజీ డిపిఎం బి సుబ్బారావు, ఐబి డీపీఎం కపారావు, చేయూత డిపిఎం రాంబాబు, ఎస్ఎన్‌పాడు ఏరియా కోఆర్డినేటర్ విజయమ్మ, ఎపిఎం నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.



మహిళా మార్ట్‌లో పరిశీలిస్తున్న గుజరాత్ బృందం

## కార్తీక వన మహోత్సవాన్ని జయప్రదం చేయాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**ప్రజాశక్తి - కనిగిరి**

కనిగిరి పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 26న బీసీ కులాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి కార్తీక వన మహోత్సవాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరారు. స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో చేస్తున్న వనభోజనాల ఏర్పాట్లును బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గఫార్ మాట్లాడుతూ బీసీ కులాల వనభోజన మహోత్సవాన్ని జయ ప్రదం చేసి బీసీల ఐక్యత చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల నియోజకవర్గ నాయకులు పెన్నా వెంకటేశ్వర్లు, పల్లా మాలకొండయ్య, కొర్రపాటి ఓబులేసు, ఉప్పలపాటి కొండయ్య, ఎస్‌కె. నాయబ్ రసూల్, వేల్పుల వెంకటేశ్వర్లు, ఈర్ల విజయ రామరాజు, కంటు గురవయ్య, చీమలదిన్నె, వెంగయ్య, కొత్త పల్లి వెంకటేశ్వర్లు, ద్రోణదుల చెంచులు, చింతం శ్రీను, నాలి వెంకటేశ్వర్లు, కోడిపిల్ల ఆంజనేయులు, కేతనబోయి పెద్దన్న, దేవర వెంకటేశ్వర్లు, కె.మాల్యాద్రి, పాదిలి తిరుపతయ్య, హరిబాబు, బత్తుల మాల్యాద్రి, ఇర్ల శ్రీను పాల్గొన్నారు.

## బీసీ సదస్సు వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - కనిగిరి**

కందుకూరులో ఈనెల 27న నిర్వహిస్తున్న బీసీ రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఆసంఘం నాయకులు కోరారు. స్థానిక విజయ హాస్పిటల్‌లో బీసీ సదస్సుకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నియోజక వర్గ అధ్యక్షుడు నాయబ్ రసూల్, ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు మాట్లాడుతూ బీసీలకు సామాజికపరంగా అన్ని రంగాలలో అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దేపూరి వెంకటేశ్వర్లు బిటిఎ జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసులు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పట్నం నర్సింహులు, గౌరవాధ్యక్షుడు పల్లా మాలకొండయ్య, కేతనబోయిన పెద్దన్న, నాయకులు శివకాశయ్య, బారా ఇమామ్, చీమలదిన్నె వెంగయ్య, బొప్పరాజు సుబ్బారావు, ద్రోణాదుల చెంచులు,గడ్డి నరసింహులు, ఓబులేసు, తిరుపాలు, గురు ప్రసాద్,సారధి పాల్గొన్నారు .

## మెట్టపైర్లకు జీవం పోసిన వర్షం

**ప్రజాశక్తి-పిసిపల్లి**

మండలంలో మంగళ, బుధవారాల్లో కురిసిన వర్షాలు మెట్ట పైర్లకు జీవం పోశాయి. వర్షంతో మిరప రైతుల్లో ఆనందం వెల్లువిరిసింది. ఈ పాటికే ఎకరాకు రూ.40వేల వంతున పెట్టుబడిన పెట్టిన మిరప రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. వర్షాభావంతో కొన్ని చోట్ల పంట ఎండుముఖం పట్టింది. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి బుధవారం సాయంత్రం అప్పుడప్పుడూ జల్లులు పడ్డాయి. దీంతో మిరప రైతులు ఊపిరి పీల్చుకున్నారు. వర్షానికి భూములు పదునెక్కాయని మరో 15 రోజుల పాటు ఇబ్బంది ఉండదని తెలిపారు. కంది పంటకు వర్షం జీవం పోసింది. ఈ పాటికే వేసిన వరినాట్లకు కూడా వర్షం ఉపయోగంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు.

**యర్రగొండపాలెం :** యర్రగొండపాలెంలో బుధవారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీళ్లు నిలిచాయి.ఈ వర్షం పంటలకు ఉపయోగపడుతుందని మురారిపల్లి రైతు రమణారెడ్డి తెలిపారు. పొలాల్లో అరకొరగా పదునవుతుందని మిల్లంపల్లి రైతు కోటేశ్వరరావు చెప్పాడు. మిర్చి, బొప్పాయి తోటలకు బలం మందులు వేసుకోవడానికి ఈ వర్షం ఉపయోగ పడుతుందని చెప్పారు.

## సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-దర్శి**

రాష్ట్రప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. అద్దంకి రోడ్డులోని అయ్యప్ప స్వామి గుడి సమీపంలో రూ.23లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ముగ్గురు వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వేమిరెడ్డి చెన్నారెడ్డి, ఎఎంసి చైర్మన్ షకీలా, మిల్లర్ బుజ్జి, రామాలయ ట్రస్టు బోర్డు చైర్మన్, దర్శి మాజీ సర్పంచి వెన్నపూస శేషిరెడ్డి, కౌన్సిలర్లు మోహన్‌బాబు, మేడం మోహన్‌రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, రంగ, యర్రయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



సిసిరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## అప్పుల్లేని పాలన చేసిందెవరు.?

(మొదటిపేజీ తరువాయి)

బస్టాండ్‌లో జరిగిన సభకు బాలినేని శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించి.. మాట్లాడారు. చంద్రబాబు నాయుడు చేసిన అప్పులు నాడు ఆయన పాలనలో టిడిపి కార్యకర్తల జేబుల్లోకి వెళ్లాయని తెలిపారు. వచ్చే నెలలో ఒంగోలు నగరంలో 25 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని తెలిపారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తేనే రానున్న ఎన్నికల్లో తాను ఒంగోలు నుంచి పోటీ చేస్తానని పునరుద్ఘాటించారు. రాష్ట్ర మంత్రి విడదల రజని మాట్లాడుతూ గ్రామగ్రామాన సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి, ప్రజల వద్దకు పాలనను చేర్చి జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక సాధికారతకు శ్రీకారం చుట్టారని తెలిపారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సంక్షేమ పథకాలలో పెద్దపీట వేసి జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక విప్లవానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల తలరాతలు మారాలన్నా, వారి బిడ్డల భవిష్యత్తు బాగుండాలన్నా మరోసారి రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు సిఎంను చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఒడిస్సా, చత్తీస్‌గడ్, తమిళనాడు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల ప్రజలు తమను ఏపీలో కలపండని కోరుకునే స్థాయికి జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేరిందన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో 175 స్థానాలకు 175 స్థానాలు వైసిపి ఖాతాలో చేరనున్నాయని తెలిపారు. బాపట్ల ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ పేదలు బతుకులు మారాలన్నా, అంబేద్కరిజం అమలు కావాలన్నా తిరిగి రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలన తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, ఎంఎల్‌ఎ హఫీజ్‌ఖాన్, ఎమ్మెల్యేలు టిజెఆర్ సుధాకర్‌బాబు, కుందురు నాగార్జునరెడ్డి, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఎంఎల్‌సి పోతుల సునీత, కొండపి వైసిపి ఇంచార్జి అశోక్‌బాబు, రాష్ట్ర ప్రభుత్వ న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్, వైసిపి ఒంగోలు నగర కన్వీనర్ కటారి శంకర్, బీసీసెల్ జిల్లా అధ్యక్షులు గోలి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాక్సిన్

**కొనకనమిట్ల :** కొనకనమిట్ల మండలం గార్లదిన్నె పంచాయతీ పరిధిలోని వెలుగొండలోనున్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ధనుర్వాతం రాకుండా బుధవారం టిడి వ్యాక్సిన్ వేసినట్లు పిహెచ్ఎన్ బి.శైలజ తెలిపారు. 10-16 సంవత్సరాల లోపు విద్యార్థులకు ప్రిన్సిపల్ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో వ్యాక్సిన్ వేసినట్లు ఆమె తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సచివాలయ ఎఎన్ఎం రాజేశ్వరి, ఆశాకార్యకర్త, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దారుగా వెంకటేశ్వర్లు

**రాచర్ల :** రాచర్ల తహశీల్దారుగా ఎల్. వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన రాచర్ల డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తూ తహశీల్దారుగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దారు దిలీప్ కుమార్ ఒంగోలు కలెక్టర్‌కు బదిలీపై వెళ్లారు.

## భవిత కేంద్రంలో అన్నదానం

**పొదిలి :** తమ స్నేహితుడి జ్ఞాపకార్థం మిత్రులు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని ఎంఇఒ. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. స్థానిక భవిత పాఠశాలలోని విద్యార్థులకు వెంకట నారాయణ జ్ఞాపకార్థం ఆయన మిత్రులు అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎంఇఒ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుపాల్గొన్నారు. .

## పప్పుశనగలు పంపిణీ

**వెలిగండ్ల :** మండల పరిధిలోని గోకులం రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు సబ్సిడీపై పప్పుశనగలు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామన మహాలక్ష్మమ్మ, మాజీ జడ్‌పిటిసి ఆర్.తిరుపతిరెడ్డి, నాయకులు వై.నాగూర్ యాదవ్, టి.దేవసహాయం, గజ్జల వెంకటరెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు పొల్లా సుబ్రమణ్యం, వై.నారాయణ, ఎం.ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి అభినందనలు

**ప్రజాశక్తి - మార్కాపురం**

ఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మార్కాపురంలోని వాసవీ విద్యా నికేతన్ విద్యార్థి ఇమ్మడిశెట్టి వెంకట తేజేష్ పాల్గొన్నాడు. పోటీల్లో ప్రతిభ చూపి కాంస్య పతకం, సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపల్ కె.రంగయ్య, వైస్ ప్రిన్సిపల్ ఎన్.లావణ్య, ఎఒ కె.రంజిత్ తదితరులు తేజేష్‌ను అభినందించారు.

## కొప్పోలు ప్రతాప్‌కు డాక్టరేట్

**ప్రజాశక్తి - పెద్దదోర్నాల**

పెద్దదోర్నాల డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్న కొప్పోలు ప్రతాప్ కృష్ణా విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు.సింథసిస్ క్యారెక్టరైజేషన్ అండ్ ఆఫ్ ఎఫ్ఈబెస్డ్ నానో పార్టికల్స్ ఫర్ ధెయిర్ రిమూవల్స్‌పుల్ అప్లికేషన్స్ అనే అంశంపై పరిశోధనాత్మక గ్రంథం సమర్పించినందుకు విశ్వ విద్యాలయం నుంచి ప్రతాప్‌కు పిహెచ్‌డి పట్టాను ప్రదానం చేశారు. ఆచార్య భవనేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతాప్ పరిశోధన చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సావిత్రి, అధ్యాపకులు తదితరులు ప్రతాప్‌ను అభినందించారు.

## ఎస్ఐకు సన్మానం

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

యర్రగొండపాలెం ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎం వెంకట రాజేష్‌ని మార్కాపురం డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు పిలిసెల కోటేశ్వరరావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుంటి పెద్ద అచ్చయ్య, తూమాటి చెన్నకేశవులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 8నుండి నిరవ నిరవధిక నిరాహార దీక్ష చేపడుతున్నట్లు అమర్తూరు ప్రాజెక్టు అంగన్వాడీ యూనియన్ నాయకులు బొనిగల ఆగస్టీన్ తెలిపారు. సిడిపిఒ విజయలక్ష్మికి సమ్మె నోటీసులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు యాప్‌ల వత్తిడితో అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలు చేయాలని కోరారు. 2017నుండి టీఏ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆరు నెల నుండి అంగనవాడీ కేంద్రాల అద్దె బకాయిలు అందజేయాలని అన్నారు. కేంద్రాలకు నాణ్యమైన సరుకును సరఫరా చేయాలని అన్నారు. కేంద్రాల్లో పనిచేసే సిబ్బందికి ప్రమోషన్‌కై వయో పరిమితిని 56ఏళ్లకు పెంచాలని కోరారు. రాజకీయ జోక్యాన్ని నివారించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్నట్లు పేర్కొన్నారు. సిఐటియు జిల్లా నాయకులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ పని చేసే అంగన్వాడీలకు ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే తరహాలో పథకాలు నివారిస్తున్నారని అన్నారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేసేటప్పుడు మాత్రం స్కీం వర్కర్లుగా పేర్కొంటూ ప్రభుత్వం నిరాకరిస్తుందని విమర్శించారు. అంగన్వాడీలకు వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5లక్షలకు పెంచాలని అన్నారు. ఆఖరి వేతనంలో సగం పెన్షన్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమ్మెకు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకుల మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు ఈ బసవమ్మ, ఎం కామేశ్వరి, ఆర్ సావిత్రి, సుజాత, పద్మావతి, విజయ పాల్గొన్నారు.


సమ్మె నోటీసు ఇస్తున్న సిఐటియు, అంగనవాడీ కార్యకర్తలు


పనులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ బలరామకృష్ణమూర్తి

## పనులు త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - చీరాల

రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి అధికారులను ఆదేశించారు. పట్టణంలోని మసీదు సెంటర్‌లో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. పట్టణానికి వచ్చేందుకు ప్రధాన రహదారి అయిన మసీదు సెంటర్ రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయన వెంట వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జైసన్ బాబు, కంపా అరుణ్, గుంటూరు ప్రభాకరరావు, కలవకూరి యానాది రావు, గొట్టిపాటి ఎబినేజర్, తోకల అనిల్, కోలా శివ, కోడూరి ప్రసాదరెడ్డి, మల్లీ రామకృష్ణ, దామర్ల శ్రీకృష్ణ, కట్టా గంగయ్య, మునిసిపల్ డిఈ ఐసయ్య, ఏఈ కట్టా రవి ఉన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న పట్టభద్రుల సంఘం ప్రతినిధులు

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక బాలుర వసతి గృహంలో పట్టభద్రుల సంఘం ద్వారా శస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ సూర్యదేవర ఉమా మోహన్ జన్మదినం సందర్భంగా బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. పట్టభద్రుల సంఘం సభ్యులు డాక్టర్ ఉమామోహన్ ఆత్మీయులు మద్దాల సతీష్ తమ సంఘం సేవలను తెలిపారు. కార్యక్రమంలో పట్టభద్రుల అధ్యక్షులు ప్రత్తి వెంకటసుబ్బారావు, సెక్రెటరీ సుంకర వెంకటలక్ష్మీ ప్రసాద్, సహాయ కార్యదర్శి చుండూరి నాగాంజనేయులు, తునుగుంట్ల మానస, రామాంజ నేయులు, ప్రిరక్ సుబ్రహ్మణ్యం, లక్ష్మి బొల్లపల్లి, బెంజిమెన్ పాల్గొన్నారు.


విద్యార్థిని గీతికశ్రీని అభినందిస్తున్న హెచ్‌ఎం శ్రీనివాసశర్మ

## అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఈనెల 23నుండి నరసరావుపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సూరేపల్లి విపి అండ్ జివిఎస్ఎం ఉన్నత పాఠశాల విద్యార్థిని బొర్ర గీతికశ్రీ ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసశర్మ తెలిపారు. క్రీడా పోటీల్లో డిస్కస్ త్రో విభాగంలో గీతికశ్రీ గుంటూరు జిల్లా జట్టు తరుపున ఆడనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినితో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు జీవిఎస్ నాగేశ్వరరావును పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు ఏపూరి చలమయ్య, కార్యదర్శి రావు కృష్ణారావు గురువారం అభినందించారు.

## ఎస్ఐ సమందర్‌వలీకి రిమాండ్

ప్రజాశక్తి - అద్దంకి


ఎస్ఐ సుమందర్‌వలి

స్థానిక పోలీస్ స్టేషన్‌లో గతంలో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహించిన ఎస్‌కె సమందర్‌వలిపై బాధితులు పోలీస్ స్టేషన్‌లో అప్పటి సిఐని కలిసి తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐపై కేసు నమోదు చేశారు. ఆ కేసులో సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్ఐ సమందర్‌వలిని బుధవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. విచారించిన న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

# కుందేరులో కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

కుందేరులో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ఈనెల 19న స్పందనలో ఇచ్చిన ఫిర్యాదుపై పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం, ప్రజావేదిక, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు కుందేరు ఆక్రములపై ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించి స్పందన ఇంచార్జ్ డిఆర్ఓ వెంకటరమణ సుప్రీంకోర్టు గైడెన్స్, జీఓ నెంబర్ 188 ప్రకారం నీటిపారుదల వనరైన కుందేరు దురాక్రమణదారులపై చర్యలు తీసుకొని, అక్రమంగా నిర్మాణం చేస్తున్న కట్టడాలను ప్రభుత్వ నిధులతో రెండు బుల్డోజర్లతో తొలగించి రిపోర్టు సబ్మిట్ చేయమని 7రోజులు గడువు ఇచ్చారని అన్నారు. రెండు రోజుల్లో చర్యలు తీసుకోమని డిఆర్ఓ ఆర్డీఒకు చెప్పినట్లు తెలిపారు. అయినప్పటికీ చర్యలు తీసుకోలేదని అన్నారు. ఆక్రమణలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. అక్రమ నిర్మాణాలు తొలగించకుంటే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. న్యాయ పోరాటం చేయాల్సి వస్తుందని అన్నారు. ఆర్డీఓ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రజావేదిక నాయకులు గుమ్మడి ఏసు రత్నం, సిపిఎం కార్యదర్శి ఎన్ బాబూరావు, చేతి వృత్తుల సంఘం పార్టీ నాయకులు శీలం వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ అధ్యక్షులు లింగం జయరాజు, దోగుపర్తి కృష్ణ, సిపిఐ నాయకులు బత్తుల శామ్యూల్, దుడ్డు భాస్కర్, దుడ్డు విజయ్ సుందర్, ఎరుకల హక్కుల పోరాట సంఘం నాయకులు కుమార్ పాల్గొన్నారు.


ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం ఇస్తున్న నేతలు


సమావేశంలో జెవివి నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి

## ప్రజల్లో శాస్త్రీయ ఆలోచన పెంచాలి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

సైన్సు, సామాజిక శాస్త్రాలు మేళవింపు అవసరమని జెవివి రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ప్రజల్లో ఊరూరా శాస్త్రీయ ఆలోచన పెంచాలని కోరారు. జెవివి సాంస్కృతిక విభాగం, ఘంటసాల చైతన్య వేదిక, ఝాన్సీ రాణి కళావేదిక, ప్రజాస్వామ్య ఐక్య వేదిక, సోదర సంఘాల ఆధ్వర్యంలో చైతన్య భవన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జెవివి ఒక ప్రజాసైన్స్ ఉద్యమ సంస్థగా దేశవ్యాప్తంగా నవంబర్ నుండి 2024 ఫిబ్రవరి వరకు ప్రచార ఉద్యమం చేపట్టిందని అన్నారు. సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షులు గాదె హరిహరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటరు చైతన్యం గురించి వివరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షులు ఆట్ల బాలాజీరెడ్డి భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ గురించి చెప్పారు. మహిళా కన్వీనర్ ఏ కళ్యాణి ప్రచార ఉద్యమం గురించి వివరించారు. అభ్యుదయ భావాల వేదిక నాయకులు జీవశాస్త్రం, చార్లెస్ డార్విన్ పరిణామ సిద్ధాంతాలపై మాట్లాడారు. సమావేశంలో జి రాజారావు, బి విల్సన్, డి నిర్మలమ్మ, దాసరి లక్ష్మి, పి లక్ష్మి, నూరు బాషా శ్రీనివాస్, ఎస్‌కె సుభాని, ఇస్రాయిల్, శరత్ బాబు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకులు అంజంరాజు మృతి

ప్రజాశక్తి - పంగులూరు


సరికొండ అంజమరాజు(82)

సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ సరికొండ అంజంరాజు (82) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ బుధవారం రాత్రి మరణించారు. గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను ఒంగోలులోని ఒక ఆసుపత్రికి తీసుకెళ్లారు. అంజమరాజుకు క్యాన్సర్ అని, అది ఈపాటికే చివరి దశకు వచ్చిందని చెప్పటంతో బయట మంజులూరులోని ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. నాలుగు రోజులుగా మంచంలోనే ఉన్న ఆయన బుధవారం రాత్రి మరణించారు. చిన్నప్పటి నుండి కమ్యూనిస్టు భావాలతో ఉండేవాడు. మొదట ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పనిచేసిన ఆయన 1990 ప్రాంతంలో సిపిఎం సభ్యత్వం తీసుకున్నారు. అప్పటి నుండి అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారు. మండలంలో జరిగిన అనేక ఉద్యమాల్లో ఆయన ఉన్నారు. వృద్ధాప్యం మీద పడినా పార్టీ కార్యక్రమాల్లో మాత్రం చురుగ్గా పాల్గొనేవారు. రెండేళ్ల క్రితం ఆయన కుమారుడు లక్ష్మణరాజు రోడ్డు ప్రమాదంలో మరణించారు. దీంతో కొంత మానసికంగా ఇబ్బంది పడ్డాడు. తన శరీరంలో బలపడు తున్న క్యాన్సర్‌ను తెలుసుకోలేకపోయాడు. చివరి దశలో ఆసుపత్రికి వెళ్లిన ఫలితం లేకపోయింది. అంజమరాజు మృతదేహానికి సిపిఎం నాయకులు సుబ్బరాజు, రామచంద్రరాజు, లక్ష్మణ్ రాజు, వైసీపీ బీసీ సెల్ మండల కన్వీనర్ చక్రవరం భాస్కర్ రాజు నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, జిల్లా నాయకుడు రాయని వినోద్ బాబు, గుడిపాటి మల్లారెడ్డి, రాయని కృష్ణకుమారి మంచి కమ్యూనిస్టును కోల్పోయామని పేర్కొన్నారు. తమ సంతాపం ప్రకటించారు. ఆయనకు భార్య ఆదిశేషమ్మ, కుమార్తెలు విజయమ్మ, ఇందిరా ఉన్నారు. అంజమరాజు అంత్యక్రియలు గురువారం బయట మంజులూరులో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.


షాలేంరాజును అభినందిస్తున్న సుందర్‌కుమార్

## 'అభయాంజనేయస్వామి' వార్షికోత్సవం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని కోనేటిపురం పంచాయతీ పరిధిలోని పడమటిపాలెం గ్రామంలో అభయాంజనేయ స్వామి 15వ వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన విశ్రాంత ఐఎఎస్ అధికారి పడమట సుందర్ కుమార్ గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఏటా ఉత్సవాల నిర్వహిస్తూ ఉంటారు. గ్రామస్తుల పిలుపుమేరకు గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజ్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. విశ్రాంత ఐఎఎస్ అధికారిగా సుందర్ కుమార్ గ్రామానికి తన వంతు సహకార సహకారాలు అందిస్తూ గ్రామాభివృద్ధికి సహకరించడం అభినందనీయమని షాలెంరాజు అన్నారు. గ్రామాభివృద్ధికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని అన్నారు. ఈసందర్భంగా షాలెం రాజును సుందర్ కుమార్ షాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ ఏపీ ఇన్చార్జ్ యస్సం సురేష్, పరిశ వీరాంజనేయులు, లక్క గోపి, కూచిపూడి సురేష్ పాల్గొన్నారు.

# నిజాయతీ చాటుకున్న కుటుంబం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని1 వార్డుకు చెందిన యద్దనపూడి గోపిరాజుకు అద్దంకి - బల్లికురవ ప్రధాన రహదారి రోడ్డు మార్జిన్‌లో ఇటుక బట్టీల వద్ద మంగళవారం ఒక సంచి దొరికింది. గోపిరాజు ఆ సంచిలో ఏముందో చూద్దామని ఆ సంచిని పరిశీలించాడు. ఆ సంచిలో రూ.లక్ష నగదు, విలువైన బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించాడు. ఆ బంగారు ఆభరణాలపై ఉన్న అడ్రస్ ఫోన్ నెంబర్లను పరిశీలించాడు. ఆ ఫోన్ నెంబర్ అడ్రస్ జె పంగులూరు మండలం రాంకూరు గ్రామానికి చెందిన యానాదులు దుర్గారావుగా గుర్తించాడు. పోగొట్టుకున్న వ్యక్తుల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నాడు. వారిని పిలిపించి గోపిరాజు నివాసంలో సాయంత్రం పెద్దల సమక్షంలో తనకు దొరికిన సొమ్మును బాధితునికి అందజేశారు. మానవత్వాన్ని, నిజాయితీని చాటుకున్న గోపిరాజు కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు.



పోగొట్టుకున్న సొమ్ము, నగలు అందిస్తున్న గోపిరాజు

# మహాధర్నాను జయప్రదం చేయండి

**ప్రజాశక్తి-చీమకుర్తి**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు,రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 27,28 తేదీలలో విజయవాడలో 36 గంటల పాటు నిర్వహిస్తున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు కోరారు. స్థానిక పంగులూరి కృష్ణయ్య భవనంలో బుధవారం నిర్వహించిన సిఐటియు నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బి.వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిసిగ్గుగా కార్పొరేట్ల సంపద పెరిగే విధంగా విధానాలను అమలు చేస్తుందన్నారు. దీంతో కార్మికులు,రైతులు,ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు.రైతు పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు.చిన్న,చిన్న పరిశ్రమలు సంక్షోభంలో కూరుకుపోయి, కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లామల్లి ఆంజనేయులు, నాయకులు పూసపాటి వెంకటరావు, ఇ.నాగయ్య, శ్రీను, సురేష్,జి.అయ్యల నాయుడు, కనకరాజు,ఏడుకొండలు, సర్వన్, రాఘవరెడ్డి, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు. **మార్కాపురం :** రైతు సమస్యలపై ఈనెల 27 28వ తేదీల్లో విజయవాడలో నిర్వహిస్తున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం, ఎపి సంయుక్త కిసాన్‌మోర్చా, వ్యవసాయ, కార్మిక సంఘం నాయకులు కోరారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం, సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దేవెండ్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపీ సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు తీవ్ర ఇబ్బందులకు గరువుతున్నారు. అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదన్నారు. నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించు కోవాలని, కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్, డైలీ వేజ్, కంటింజెంట్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డీకే.రఫీ, పట్టణ కార్యదర్శి పి. రూబేను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుమ్మా బాలనాగయ్య, దగ్గుపాటి సోమయ్య, సిపిఐ నాయకులు అందే నాసరయ్య, గుండాల కాశయ్య రైతు సంఘం నాయకులు దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, శంకర్, రాజశేఖర్ రెడ్డి, బాణాల రామయ్య, రేపు తిరుపతయ్య కెవిపిఎస్ నాయకులు జె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



చీమకుర్తిలో మాట్లాడుతున్న కాలం సుబ్బారావు



మార్కాపురంలో మాట్లాడుతున్న చుండూరు రంగారావు

## రహదారిని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**ప్రజాశక్తి -కనిగిరి**

కనిగిరి మున్సిపల్ పరిధిలోని మోడల్ స్కూల్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్‌అబ్దుల్ గఫార్ అన్నారు. మోడల్ స్కూల్ వద్ద నుంచి జగనన్న కాలనీ వరకూ ఉన్న రహదారిని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గఫార్ మాట్లాడుతూ కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ సహకారంతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌తో మాట్లాడి రహదారిని వీలైనంత త్వరలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ రహదారి పూర్తయితే మోడల్ స్కూల్ విద్యార్థులకు సౌకర్యంగా ఒటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాసరి మురళి, పెద్దన్న పాల్గొన్నారు



రహదారిని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

## వృద్ధాశ్రమం ప్రారంభం

**ప్రజాశక్తి-చీమకుర్తి**

చీమకుర్తిలోని రామ్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అరుణోయ ఆదరణ పౌండేషన్ వృద్ధాశ్రమాన్ని లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి.జవహర్ బుధ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జవహర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు చలువాది బదరీ నారాయణ మాట్లాడుతూ వృద్ధాశ్రయం ప్రారం భించడం అభినంద ˆనీయమన్నార ు.వృద్ధుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. తమవంతు సహకారం అంది స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు పబ్బిశెట్టి శ్రీనివాసరావు, లయన్స్‌క్లబ్ డైరక్టర్ చలువాది రమేష్, పి. శ్రీనివాస మూర్తి, వృద్ధాశ్రమం నిర్వాహకులు ఎన్. కృష్ణకుమారి, ఎన్.నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



:వృద్ధాశ్రయాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ జవహర్

## వైసిపిని తరిమికొట్టాలి : టిడిపి

**ప్రజాశక్తి-మార్కాపురం**

రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టాలని, టిడిపి ఆదరించాలని టిడిపి మార్కాపురం నియోజకవర్గ పోల్‌మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి తెలిపారు. 19వ వార్డులో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడారు. ప్రజలపై భారాలు మోపడంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో నెంబర్‌వన్‌గా నిలిచారన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం, జైలులో ఉంచడం సిఎం జగన్ పనిగా పెట్టుకున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు, వాటి ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి వార్డు ఇన్‌ఛార్జి, మార్కాపురం పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, డి.మస్తానయ్య, ఇబ్రహీంఖాన్, గులాబ్‌ఖాన్, జాన్ డేవిడ్ పాల్గొన్నారు. **కొండపి :** రాష్ట్రంలో వైసిపి అరాచకాలు, ఆగడాలకు అంతేకుండా పోతోందని ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ధ్వజ మెత్తారు. మండల పరిధిలోని ఇలవర గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు బి.మలమందనాయుడు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిటనీ చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో వైసిపి ఓటమి భయం పట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, బత్తుల నారాయణ స్వామి, వసంతరావు, నరసారెడ్డి, టి.కృష్ణారెడ్డి, యనమద్ని వెంకటేశ్వర్లు, చింతల వెంకటరావు, సుబ్బరామయ్య, బి.సోమయ్య, టిడిపి యూత్ మండల అధ్యక్షుడు కాలేషా, మహిళా అధ్యక్షురాలు బి.ప్రసన్నలక్ష్మి, మాజీ ఎంపిపి దేవూరి రత్తమ్మ, నేతి రవికుమార్, మస్తాన్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.



కొండపిలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే స్వామి

## భవిష్యత్‌పై అవగాహన కల్పించాలి

### జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జగన్నాథ్

**ప్రజాశక్తి-మార్కాపురం**

విద్యార్థులు చదువులో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని, దేశానికి వారి అవసరం ఎంతైనా ఉందని, భవిష్యత్ ఉన్నతంగా, దేశానికి ఉపయోగపడేలా ఉండటం కోసం అవగాహన కల్పించాల్సిన అవసరముందని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత టి.ఎన్.జగన్నాథ్ ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపా ధ్యాయుడు మునగాల చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన 'గెస్ట్ ఏ కలెక్టర్' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ తోట చందన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ నిర్మిం చుకోవడంలో మనం చేయాల్సిన గురుతర బాధ్యతను గుర్తు చేశారు. విద్యార్థులు ఎదగడం అనేది రేపటి భారతదేశానికి పునాది అన్నారు. మార్గదర్శిని జిల్లా అబ్జర్వర్ మార్కాపురం రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ క్రమ శిక్షణ, సరైన పట్టుదలతో సాధిం చాలన్నారు. గట్టిగా కషి చేస్తే భవిష్యత్తు అంతా మీదేనని విద్యార్థులను ప్రోత్స హించాలన్నారు. కలెక్టర్ అతిథిగా డాక్టర్ శేషుకుమార్ జర్నలిజం, సైకాలజీ, ఫైన్ ఆర్ట్స్ అంశాలపై అవగాహన కల్పించి స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కెరీర్ గైడెన్స్ మెంటార్స్ సమీఉల్లా , వెంకట్రామిరెడ్డి, ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, స్టాఫ్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి, ,ఉపాధ్యాయులు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జగన్నాథ్



కలెక్టర్‌ను అభినందనలు తెలుపుతున్న సత్యనారాయణరెడ్డి

## కలెక్టర్‌ను కలిసిన 'చింతలచెరువు'

**ప్రజాశక్తి- కనిగిరి**

కనిగిరిలో ట్రాఫిక్ సమస్యను తీర్చేలా జాతీయరహదారి 565 పట్టణ బైపాస్‌ను పూర్తిచేసేలా ఆదేశాలు ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సత్య నారాయణరెడ్డి మాట్లాడుతూ గత కొద్ది నెలల నుంచి నేషనల్ హైవే అథారిటీ అధికారులతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. స్పందించిన నేషనల్ హైవే అథారిటీ అధికారులు సమస్యను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచించినట్లు తెలిపారు. డివిజన్ కేంద్రం కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వివిధ పనులు నిమిత్తం కనిగిరి రావడంతో నిత్యం ట్రాఫిక్ జాంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల జడ్‌పిటిసి గుంటక తిరుపత రెడ్డి, కనిగిరి జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వైసిపి నాయకులు వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, ములే గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## వాహన చోదకులు నిబంధనలు పాటించాలి : ఆర్‌టిఒ

**మార్కాపురం:** వాహన చోదకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఆర్‌టిఒ అమర్ నాయక్ తెలిపారు. స్థానిక శ్రీసాధన జూనియర్ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్ నాయక్ మాట్లాడుతూ వాహనాలు ఎలా నడపాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు తలకు ఎలాంటి హానీ కలగకుండా ఉండేలా హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం తాగి వాహనం నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎంవి.క్రిష్ణారెడ్డి, విఆర్‌కె. ప్రసాద్, డి.రాజగోపాల్‌రెడ్డి, జివిఎల్. రమేష్‌బాబు, ప్రిన్సిపల్ టి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపకబృందం పాల్గొన్నారు.

## కుల గణనపై సమీక్ష

**శింగరాయకొండ :** మండల పరిషత్ కార్యాలయంలో కుల గణనపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిడిఒ షేక్ జమీఉల్లా, తహశీల్దా సిహెచ్.ఉష ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయాల వారీగా యాప్‌లో అన్ని వివరాలు నమోదు చేయాలన్నారు. అన్ని వివరాలను సక్రమంగా నమోదు చేయాలన్నారు. సర్వేలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బి.శివనారాయణ, పిఆర్ ఎఇ కోటా శ్రీహరి, యుఆర్‌డి నాగరాజు, ఎపిఒ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై పశువులు సంచరిస్తే జరిమానా

**ఒంగోలు సబర్బన్** : ట్రాఫిక్‌కు అడ్డంగా, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ రోడ్లమీద సంచరించే పశువుల యాజమానులకు జరిమానా విధిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. ఒంగోలు నగరంలో రోడ్లపై సంచరిస్తున్న పశువులను కార్పొరేషన్ అధికారులు బుధవారం బందిలదొడ్డికి తరలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇష్టారీతిన పశువులను రోడ్లమీదకు వదులుతున్నందున నిత్యం ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉంటుందన్నారు. ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లు అపరిశుభ్రంగా ఉంటున్నాయని తెలిపారు. పశువుల యజమానులు తమ పశువులను వారి సంరక్షణలో ఉంచుకోవాలని సూచించారు. ఇష్టారీతిన రోడ్లమీదకు వదిలితే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్ ఎన్. పిచ్చియ్య తదితరులు పాల్గొన్నారు.

## 26న చలో కర్లపాలెం

**ప్రజాశక్తి - పర్చూరు**

భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న బాపట్ల జిల్లా కర్లపాలెంలో నిర్వహించే ఛలో దళిత, ఛలో కర్లపాలెం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. స్థానిక బొమ్మల సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత నాయకులు ఎన్ కిషోర్‌బాబు, గేరా స్వరాజ్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు. కార్యక్రమంలో జూపుడి రోశయ్య, కె అలెక్స్, నీలం ప్రదీప్ పాల్గొన్నారు.



రైతులకు యాజమాన్య పద్ధతులు చెబుతున్న డిఎ నాయక్

## రైతులకు అవగాహన సదస్సు

**ప్రజాశక్తి - కర్లపాలెం**

మండలంలోని బుద్ధాం గ్రామం నందు పొలంబడి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మేలైన యాజమాన్య పద్ధతులపై డిడిఏ బాలు నాయిక్ అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మేలైన యాజమాన్య పద్ధతులు పాటించిన రైతులకు ఒక సర్టిఫికేట్ కల్పించిందని అన్నారు. వారి దిగుబడిని అధిక రేటుకు విక్రయించుకునే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం వరిలో వచ్చు తెగుళ్ళు, వాటి యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. ఏడిఏ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వరిలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటిస్తున్న రైతులకు, ఇతరలుకు మధ్య వ్యత్యాసాన్ని, అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏడిఏ లక్ష్మీ, ఎఒ సుమంత్ కుమార్, పొలంబడి ఏఓ కిరణ్మయి, వ్యవసాయ సహాయకులు బాజి, గోపి, సునీత పాల్గొన్నారు.



కులగణనపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ

## కులగణనపై సిబ్బందికి శిక్షణ

**ప్రజాశక్తి - రేపల్లె**

స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు కులగణనపై బుధవారం శిక్షణ నిర్వహించారు. మండలంలోని సింగపాలెం, మోళ్ళగుంట, చోడయపాలెం, వడ్డీవారిపాలెం, తుమ్మల, ఉప్పూడి, పోటుమెరక సచివాలయల సిబ్బందికి ఎంపీడీఒ కె శివపార్వతి సర్వే విధి విధానాలను వివరించారు. ఈనెల 27నుంచి డిసెంబర్ 10వరకు జరుగుతుందని అన్నారు. ఈఒపీఆర్డి మల్లికార్జునరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 9న జాతీయ లోక్ అదాలత్

**ప్రజాశక్తి - పర్చూరు**

స్థానిక కోర్టు భవనాల సముదాయంలో డిశంబరు 9న జరుగుతున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం సుధ కోరారు. రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవటానికి లోక్ అదాలత్ ఒక రాజమార్గమని అన్నారు. భరణం కేసులు, నగదు బాకీ వసూళ్ళు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్‌తో పాటు రాజీ చేసుకోదగ్గ కేసులను పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు.

## మూలాయం సింగ్ జయంతి

**ప్రజాశక్తి - చీరాల**

యుపి మాజీ సిఎం మలాయం సింగ్ యాదవ్ 84వ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక గడియార స్తంభం వద్ద ఉన్న విగ్రహానికి ఎస్‌పి జిల్లా అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు యాదవ్, చీరాల నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు సత్వరం పరిష్కరించాలి

### జగనన్నకు చెబుదాం స్పందనలో కలెక్టర్ రంజిత్‌బాషా

**ప్రజాశక్తి - నగరం**

జెకెసిలో వచ్చిన అర్జీలకు అధికారులు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. మండలంలోని ఎస్‌విఆర్‌ఎం కళాశాల ఆడిటోరియంలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అర్జీదారులు అధిక సంఖ్యలో స్పందనకు హాజరైనప్పటికీ 17అర్జీలు మాత్రమే నమోదు అయ్యాయి. జెకెసిలో నమోదయ్యే అర్జీలు ముఖ్యమంత్రికి వెళ్లినట్లుగా అధికారులు భావించాలని కలెక్టర్ చెప్పారు. ఇప్పటి వరకు మండలం నుంచి 282అర్జీలు నమోదైనట్లు తెలిపారు. 85శాతం అర్జీలను పరిష్కరించినప్పటికీ 18అర్జీలు పునరావృతం కావడంపై ఆయన ఆరా తీశారు. జెకెసిలో నమోదైన అర్జీలు నాణ్యతతో పరిష్కరిస్తే పునరావృతం కావని స్పష్టం చేశారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. పునరావృతమైన ఆర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అర్జీదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం మంచి పద్ధతి కాదని సూచించారు. నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపడాలని చెప్పారు. ప్రజలకు



వినతి పత్రం స్వీకరిస్తున్న కలెక్టర్ పి రంజిత్‌బాషా

అసౌకర్యం కలగకుండా నిర్దేశించినట్లు పారిశుద్ధ్యం చేపట్టాలని అన్నారు. మండలంలోని జగనన్న కాలనీలలో పక్కా గృహ నిర్మాణాలు మరింత వేగంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు లక్ష్యాలు నిర్దేశించినప్పటికీ వాటిని చేరుకోలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పద్ధతి మార్చుకొని నిబద్ధతతో పనిచేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఇళ్ళ స్థలాలు కేటాయించాలని నగరం ఎస్సీ కాలనీవాసులు కోరారు. గ్రామానికి చెందిన పిన్నిబోయిన గోపాలరావు తన భూమిలో ఆక్రమణలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ధూళిపూడి సౌత్ శివారు కారంకివారిపాలెంలోని పంచాయితీకి చెందిన చెరువు ఆక్రమణకు గురై వ్యర్థాలను చెరువులోకి వదులుతున్నారని, అందుకు బాధ్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొలగానివారిపాలెం శివారు లుక్కావారిపాలెం గ్రామస్తులకు స్మశానానికి స్థలం కావాలని కోరారు. మరి కొందరు తమ భూములు ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేయాలంటూ అర్జీలు దాఖలు చేశారు. గతంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో మండలం నుంచి 282అర్జీలు అందాయని తెలిపారు. వాటిలో 85శాతం సమస్యలు పరిష్కరించినట్లు చెప్పారు. తొలుత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ జిల్లా కలెక్టరు రంజిత్బాషాను సత్కరించారు. స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, రేపల్లె ఆర్‌డిఒ బిఎస్ హేలాషారోన్, మండల ప్రత్యేక అధికారి సైదా నాయక్, ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, డిఎల్పిఒ తాతా శంకరరావు, రేపల్లె రూరల్ సిఐ శివశంకరరావు, ఎస్ఐ డి రామకృష్ణ, తహశీల్దారు ఎం ప్రమీల, ఎంపీడీఒ ఎంకె చక్రపాణిప్రసాద్, ఎంఇఒ కె హరిబాబు, ఎఒ వేమూరి రమేష్బాబు, డిటి ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న చీరాల ఛైర్మన్ జంజనం



సంక్షేమ పథకాలు వివరిస్తున్న వైసిపి అధ్యక్షులు వెంకయ్య

**ప్రజాశక్తి - చీరాల**

వైసీపీ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజల అభివృద్ధిని ఆకాంక్షిస్తుందని మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి ఇంచార్జీ కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్ బాబు అధ్యక్షతన పట్టణంలోని క్లస్టర్-2లోని హైయర్ పేట సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీస్ పట్టణ ఇంచార్జీలు దాసరి రామకృష్ణ, కోలా శివ, వైసిపి జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, వాసిమల్ల వాసు, కౌన్సిలర్ గోలి స్వాతి, మల్లెల లలిత రాజశేఖర్, చుక్కా నాగలక్ష్మీ, బత్తుల అనిల్, మించాల సాంబశివరావు, గోలి జగదీష్, షేక్ సుభాని, షేక్ మహిమూద్, యాతం మేరీ బాబు, మామిడాల సుబ్బారావు, చిలుకోటి శ్రీనివాసరావు, శవనం సామ్యేల్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

**రేపల్లె :** గ్రామీణ నిరుపేద కుటుంబాలకు రూ.కోట్ల విలువైన సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే చెందుతుందని వైసీపీ రూరల్ అధ్యక్షుడు గాదె వెంకయ్య బాబు అన్నారు. మండలంలోని నల్లూరులో రాష్ట్రానికి జగనే ఎందుకు అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి బొర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పాలనను వివరించాలని అన్నారు. నల్లూరు పంచాయితీకి రూ.13కోట్లకుపైగా సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. మరోసారి సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కోన శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**సంతమాగులూరు :** సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ పేదల జీవితాలలో వెలుగులు ఉండాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మళ్లీ రావాలని వైసీపీ మండల కన్వీనర్ చింతా రామారావు అన్నారు. మండలంలోని కొప్పరం గ్రామంలో బుధవారం వై ఏపి నీడ్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సచివాలయం పరిధిలోని సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా బోర్డును ఆవిష్కరించారు. వైసిపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్ అవసరం, సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు, సంక్షేమ పథకాల లబ్ధిదారులందరూ కుల, మత, పార్టీలకతీతంగా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి అంగడి కోటేశ్వరమ్మ, జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, నాయకులు అంగడి నాగేశ్వరరావు, తమ్మిశెట్టి సుబ్బయ్య, పేరం కోటేశ్వరరావు, బండి కోటిరెడ్డి, మదన్, తేలప్రోలు వెంకట్రావు, సొసైటీ అధ్యక్షులు మహబూబ్ సుభాని, షేక్ మస్తాన్ వలి పాల్గొన్నారు.



వైసిపి జెండా ఆవిష్కరిస్తున్న వైసిపి కన్వీనర్ రామారావు

## హక్కులను వినియోగించుకోవాలి

**ప్రజాశక్తి - చీరాల**

వినియోగదారుల హక్కులు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని కన్స్యూమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి డి ఇమ్మానియేలు అన్నారు. వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కల్పించారు. వస్తువులు కొనుగోలు సందర్భంలో తయారీ తేదీ, తుదిగడువు, తయారీ దారుని చిరునామా, నాణ్యత, బరువు తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. గోడ పత్రికలను హెచ్‌ఎం ఎ వెంకటేశ్వరరావు ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె వెంకటేశ్వరరెడ్డి, వినియోగ భారతి సంస్థ జిల్లా అధ్యక్షులు ఎస్‌డి మతీన్, సభ్యులు పి రాఘవ పాల్గొన్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

## వాలీబాల్ విన్నర్స్‌గా 'సెయింట్ ఆన్స్'

**ప్రజాశక్తి - వేటపాలెం**

వాలిబాల్ జట్టు జాతీయ స్థాయి పాటీలలో తమ విద్యార్థులు విన్నర్స్ గెలుపొందినట్లు కళాశాల మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి తెలిపారు. శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజిలో నవంబర్ 18 నుండి 20 వరకు జరిగిన సిల్వర్ జూబ్లి సెలబ్రేషన్స్ సందర్భముగా జరిగిన జాతీయ స్థాయి గేమ్స్, స్పోర్ట్స్ పోటీలలో వాలీబాల్ పోటీలలో పాల్గొన్న 40 జట్లుతో పోటీపడి తమ జట్టు విజ్ఞానయూనివర్సిటి జట్టుపై ఫైసల్స్‌లో గెలిచి విన్నర్స్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ ఎం వేణు గోపాలరావు తెలిపారు. కళాశాల పిడి అన్నం శ్రీనివాసరావు, డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు పాల్గొన్నారు.



వాలీబాల్ విజేతలతో ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు



సొనపూడ్చే పనులు చూసేందుకు వచ్చిన అధికారులు

## బస్ షెల్టర్ పేరుతో సొన పూడ్చివేత

**ప్రజాశక్తి - వేటపాలెం**

స్థానిక బిబిహెచ్ డిగ్రీ కాలేజీ, బైపాస్ జంక్షన్ వద్ద ఉన్న సర్వే నంబర్ 192/4బి, 4సి సొనను కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లతో పూడ్చి వేస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక రెవిన్యూ అధికారులు సంఘటనా స్థలానికి వచ్చి నిలుపుదల చేశారు. అంతే వేగంగా అజ్ఞాత ఫోన్ కాల్‌తో అధికారులు వెనక్కి వెళ్ళిపోయారు. గంటల వ్యవధిలోనే సొన పూర్తిగా పూడ్చివేశారు. సొన దగ్గరుండి పూడుస్తున్న వ్యక్తులు మాత్రం బస్సు షెల్టర్ నిర్మాణానికని చెప్పటం గమనర్హాం. దీనిపై నేషనల్ హైవే అథారిటీ అధికారులు, స్థానిక రెవిన్యూ అధికారులు మాట్లాడక పోవడం తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని సొన భూములను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# ఆరోగ్యకేంద్రాల ద్వారా విస్తృతంగా వైద్యసేవలు

**ప్రజాశక్తి - పంగులూరు**

ఉప వైద్య కేంద్రం ద్వారా ప్రజలకు విస్తృతంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు మండలంలోని అలవలపాడు సబ్ సెంటర్ ఎఎన్ఎం పాలపర్తి శకుంతల, ఎంఎల్‌హెచ్‌పి సిహెచ్ మార్తమ్మ తెలిపారు. గ్రామీణ ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఉప వైద్య కేంద్రాన్ని బుధవారం "ప్రజాశక్తి" పరిశీలించిన సందర్భంగా సబ్ సెంటర్ ద్వారా చేస్తున్న సేవలను వివరించారు. సచివాలయం పరిధిలో 3,142 మంది జనాభా ఉండగా, అందులో 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలు 342మంది, గర్భిణీలు 42 మంది, బాలింతలు 34మంది ఉన్నారని తెలిపారు. ప్రజలు ఇప్పుడిప్పుడే సబ్ సెంటర్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం రోజుకు 25 నుండి 30 వరకు ఓపి వస్తుందని తెలిపారు.సీజనల్ వ్యాధులు అదుపులో ఉన్నాయని తెలిపారు. జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, మొదలైన ఇబ్బందులు ఉన్నవాళ్లు నిరంతరం వస్తుంటారని తెలిపారు. గ్రామంలో డెంగ్యూ వ్యాధి రాలేదని చెప్పారు. ప్రతిరోజు సబ్ సెంటర్‌కు



వైద్యపరీక్షలు చేస్తున్న ఆరోగ్య కేంద్రం సిబ్బంది

గర్భవతులు, బాలింతలు, పిల్లలు, వృద్ధులు, బిపి, షుగర్ ఉన్నవాళ్లు వస్తారని తెలిపారు. 104 వాహనం వచ్చినప్పుడు వందకుపైగా ఓపీలు వస్తాయని చెప్పారు. సబ్ సెంటర్లో బీపీ, షుగర్, హెచ్‌బీ పరీక్షలు, గర్భవతులకు సిఫలిస్, హెచ్‌బిఎస్ వంటి పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. సబ్ సెంటర్లో మలేరియా, డెంగ్యూ, మొదలైన వ్యాధులకు సంబంధించిన కిట్స్ ఉన్నాయని తెలిపారు. ఎవరైనా ఆ వ్యాధులు ఉంటే సబ్ సెంటర్‌కు వచ్చి పరీక్ష చేయించుకోవచ్చని కోరారు. వీటితోపాటు హెచ్‌ఐవి, కోవిడ్ పరీక్షలు కూడా చేస్తున్నామని తెలిపారు. గర్భవతులు, ఐదు సంవత్సరాల్లో పిల్లలకు, 10సంవత్సరాల పిల్లలకు, 16సంవత్సరాల పిల్లలకు నెలలో 4బుధవారాలు, 4శనివారాలు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి, నెలకు రెండు సార్లు వీహెచ్ఎన్‌డీ ప్రోగ్రాం చేస్తున్నామని తెలిపారు. గ్రామంలోని నాలుగు పాఠశాలల్లో మూడు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు చేసి, బలహీనంగా ఉన్న విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్లు ఇస్తున్నామని అన్నారు. ప్రతి గురువారం విద్యార్థులకు విప్స్ ప్రోగ్రాం చేస్తున్నామని చెప్పారు. ఆరు నెలలకు ఒకసారి విద్యార్థులకు నులిపురుగులు టాబ్లెట్లు మింగిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి సోమ, గురువారాల్లో ఆరు నెలల నుండి ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు ఐరన్ సిరప్ వేస్తున్నామని చెప్పారు. ఈ - సంజీవని ద్వారా పేషెంట్లకు వారి వ్యాధి పట్ల డాక్టర్స్ కు ఫోన్ చేసి తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం ఆయుష్మాన్ భారతి కింద గ్రామంలోని ఏదో ఒక ప్రదేశంలో ప్రజలకు ఆరోగ్య సంబంధ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సబ్ సెంటర్లో ఆశా కార్యకర్తలు బి అరుణ, జె సువార్త, ఎం విజయలక్ష్మి పనిచేస్తున్నారు.



కషాయం తయారీ వివరిస్తున్న పాండురంగారావు

## కషాయంతో అధిక దిగుబడులు

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

దుకాణాల్లో లభ్యమయ్యే చిరుధాన్యాలతో కషాయాన్ని తయారుచేసి గింజ పాలు పోసుకునే వరి పైరిపై పిచికారి చేస్తే అధిక దిగుబడులు లభిస్తాయని ప్రకృతి వ్యవసాయ క్లస్టర్ ఇంచార్జ్ గుర్రం పాండురంగారావు సూచించారు. క్లస్టర్ సిబ్బందితో గురువారం ప్రయోగం చేశారు. 100గ్రాముల నువ్వులు 12గంటలు నాన పెట్టాలని తెలిపారు. 100గ్రాముల గోధుమలు, 100గ్రాముల మినుములు, 100గ్రాముల పెసలు, 100గ్రాముల బొబ్బర్లు, 100గ్రాముల ఉలవలు తీసుకొని వాటిని కూడా మరో 12గంటలు నానబెట్టాలని తెలిపారు. అనంతరం మొత్తం కలిపి రూబీ దానిలో పది లీటర్ల పశువుల మూత్రాన్ని కలిపి పులియబెట్టిన తర్వాత ఎకరా ఈనెక దశలో ఉన్న వరి పైరుపై పిచికారి చేస్తే తాలు గింజలు రాకుండా నాణ్యమైన గింజలతో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపి, సీఆర్పీలు ఉన్నారు.

## రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి



రేపల్లెలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

**ప్రజాశక్తి - రేపల్లె**

రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేందుకు చంద్రబాబు షఉ్యరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ దోహదం చేస్తుందని టిడిపి బూత్ కన్వీనర్ కొక్కిలిగడ్డ ధనుంజయరావు అన్నారు. పెనుమూడిలో బాబు షురిటీ బిభ విష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ అనగానే సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మినీ మ్యానిఫెస్టో వివరాలను చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేందుకు, ప్రజల బాధలు దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో టిడిపి ప్రణాళిక ప్రకటించిందని అన్నారు. కార్యక్రమంలో కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, ముప్పాల శ్రీనివాసరావు, నాగిడి నాగరాజు, నాగిడి ఆంజనేయులు, నాగిడి సుబ్రహ్మణ్యం, నాగిడి వెంకటేశ్వర్లు, తెలుగు మహిళ నాయకురాలు నాగిడి చెంచులక్ష్మి పాల్గొన్నారు.

**భట్టిప్రోలు :** మండలంలోని ఐలవరం, అద్దేపల్లి, పల్లికోన, వెల్లటూరు గ్రామాల్లో బాబు షఉరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ నినాదంతో ఇంటింటికి తిరిగి కరపత్రాలు గురువారం పంపిణీ చేశారు. బాబు షఉరిటీపై రిజిస్ట్రేషన్ చేసి పత్రాలను యువకులకు అందజేశారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రాను ఎన్నికల్లో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో పోటీ చేసే నాయకులకు మెజార్టీ ఇచ్చి గెలుపొందేలా కృషి చేయాలని సూచించారు. టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో ద్వారా ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాచర్ల నాగరాజు, వామనపల్లి కోటేశ్వరరావు, అనగాని ఏడుకొండలు, దీపాల ప్రసాద్, జగ్గారపు పాపారావు, తాతా వీరాంజనేయులు, ఎడ్ల జయశీలరావు, కంభం సుధీర్, సిరాజుద్దీన్, శ్రీనివాసరావు, బాబురావు పాల్గొన్నారు.



భట్టిప్రోలులో కరపత్రాలు పంచుతున్న టిడిపి నేతలు



పశు సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న హనుమంతరావు

## పశు సంరక్షణపై అవగాహన

**ప్రజాశక్తి - నగరం**

పశు ఆరోగ్య సంరక్షణ కార్డులను ప్రతి రైతుకు చేరే విధంగా సిబ్బంది కృషి చేయాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎం హనుమంతరావు సూచించారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుల కార్యాలయంలో నగరం, చెరుకుపల్లి, అమర్తలూరు మండలాల పరిధిలోని పశు వైద్య సిబ్బందితో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలను ప్రతి పాడి రైతుకు తెలియజెప్పాలని అన్నారు. ఆరోగ్య సంరక్షణ కార్డులను అందజేసి వాటి ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. పశువులకు బ్రూ సెల్లా టీకాలు వేయించాలని అన్నారు. ఆరోగ్యవంతమైన పశులతో పాల ఉత్పత్తి అధికంగా ఉంటుందని అన్నారు. రైతుకు ఇంటి వద్దనే అవసరమైన సహాయం చేయాలని సూచించారు. సమావేశంలో స్థానిక సహాయ సంచాలకులు డాక్టర్ ఎం నాగేశ్వరరావు, పశు వైద్యులు వెంకటేశ్వరరావు, సారధి, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## సస్యరక్షణపై రైతులకు అవగాహన

**ప్రజాశక్తి - పర్చూరు**

మండలంలోని కొత్తపాలెం గ్రామంలో ఆత్మ సౌజన్యంతో ఏడిఏ మోహనరావు అధ్యక్షతన జిల్లా వనరుల కేంద్రం, ఏరువాక కేంద్రం నుండి వచ్చిన శాస్త్రవేత్తలు సమగ్ర సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులపై రైతులకు సుచలు, సలహాలు ఇచ్చారు. రబీ సీజన్‌లో వేసిన పంటలు మీద, ఖరీఫ్‌లో వేసిన పంటల మీద రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. వరి సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ వరిలో ఉల్లి కోడు కనపడుతున్నదని అన్నారు. దీని నివారణకు ఎకారానికి కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 10కేజీలు లేదా ఫోరేట్ 10జి గుళికలు ఏకరనికి 5కేజీలు వాడాలని అన్నారు. పై పాటున క్లోరోఫైరిపాస్ 20ఇసి ఏకరాణికి 500ఎంఎల్ పిచికారి చేయాలని అన్నారు. మిరప పైరులను పరిశీలించి ఆకు ముడత, బొబ్బర తెగులు కనిపిస్తున్నదని తెలిపారు. నల్ల తామర పురుగుల నివారణకు వేపగింజల కషాయాన్ని, నీలి రంగు జిగురు అట్టలను ఏకరానికి 20 నుండి 30 వరకు పెట్టుకోవాలని సూచించారు. పురుగు నివారణకు సై యంట్రినిపోలు 240ఎంఎల్, లేదా స్పైరో టెట్రామెట్ 200ఎంఎల్ లేదా స్పినోటోరామ్ 200 ఎంఎల్ లేదా థయోమేతాక్సికాం 160గ్రాములు చల్లి నివారించు కోవచ్చని అన్నారు. ఏరువాక సైంటిస్ట్ డాక్టర్ ఓబయ్య మాట్లాడుతూ మొక్కజొన్నలో వచ్చు కత్తెరపురుగు నివారణ గురించి వివరించారు. ఇమమెక్టిన్ బెంజొట్



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

80గ్రాములు లేదా స్పైనోసాడ్ మందు 60ఎంఎల్ మందును 200వందల లీటర్ల నీటిలో కలిపి మొక్కజొన్న మొవ్వ లోపలి భాగాలు తడిచేటట్లు పిచికారి చేయాలని అన్నారు. డాక్టర్ రామకృష్ణ మాట్లడుతూ మినుము, శనగలలో వచ్చు తెగుళ్లు, పురుగుల గురించి వివరించారు. బాపట్ల డిఆర్‌సి, డిడిఎ విజయ నిర్మల మాట్లాడుతూ రబీ సీజన్‌లో వరికి బదులు ఆల్టర్నేట్ పంటలైన శనగ, మొక్కజొన్న, మినుము, పెసలు వేసుకోవాలని తెలిపారు. మోహనరావు మాట్లాడుతూ రబీలో ప్రతి ఒక్కరూ ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని అన్నారు. రైతు సోదరులకు ఖరీఫ్‌లో వేసిన పంటలకు, ఈ క్రాప్ బుకింగ్ ఫిజికల్ ఎక్‌లాజ్జిమెంట్ సర్టిఫికెట్ ఇచ్చారు. ఆర్‌బికెలలో కావలసిన ఎరువులు అందు బాటులో ఉన్నాయని అన్నారు. ఎంఏఓ రామ్మోహన్‌రెడ్డి శనగ విత్తనాలకు విత్తన శుద్ధి చేసి చూయించారు. కార్యక్రమంలో సర్పంచ్, విఏఎలు హేమంత్, నాగబాబు, రైతు సోదరులు పాల్గొన్నారు.



టిడిపి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న కొండయ్య

## వైసిపి నుండి టిడిపిలో చేరిక

**ప్రజాశక్తి - చీరాల**

వైసిపి అరాచక పాలనతో విస్తుపోయిన ప్రజలు టిడిపి తిరిగి అధికారంలోకి తీసుకు వచ్చేందుకు రాబోయే ఎన్నికలలో ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య అన్నారు. పట్టణంలోని 27, 28వార్డులైన దండుబాట, విటల్ నగర్, హరిప్రసాద్ ప్రాంతాలకు చెందిన 15కుటుంబాలు కొండయ్య ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ టిడిపిలో చేరినట్లు తెలిపారు. ప్రజలను భాగస్వాంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రాబోయే ఎన్నికలలో టిడిపిని గెలిపించాలని అన్నారు. అలపన రమణమ్మ భర్త సూర్యం ఆధ్వర్యంలో వాడాడి తిరుమల, నాయని సునీత, అలపన బోడెమ్మ, బూర గౌరి, దల్లి సాయి, నాయని లక్ష్మి, దల్లి మల్లేష్, అలపన పైడెమ్మ, దల్లి రెడ్డి, నిమ్మ జగదీష్, దల్లి రాధాకృష్ణ, దువ్వ వరలక్ష్మి టిడిపిలో చేరారు.



శ్రీనివాసరావును సన్మానిస్తున్న అటవీశాఖ సిబ్బంది

## ఉద్యోగోన్నతి సందర్భంగా సన్మానం

**ప్రజాశక్తి - బాపట్ల రూరల్**

రేపల్లె ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న పి శ్రీనివాసరావు ప్రకాశం జిల్లా కనిగిరి అసిస్టెంట్ కన్సర్వేటర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఈ సందర్భంగా మండలంలోని ముత్తాయిపాలెం నర్సరీ నందు బుధవారం ఆయనకు అభినందన సన్మాన సభ నిర్వహించారు. రేపల్లె ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా గోల్డ్ మెడల్ పొందారని డిఎఫ్ఎ ఒ భీమయ్య అన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. శ్రీనివాసరావును దుశ్యాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రేపల్లె ఇంచార్జ్ ఎఫ్‌అర్‌ఓ వివి రమణారావు, బాపట్ల డెప్యూటీ అర్‌ఓ బాలకృష్ణ, అటవీ సిబ్బంది, బాపట్ల డివిజన్ టింబర్, సామిల్ యజమానులు పాల్గొన్నారు.




వర్క్‌షాపులో వివిధ అంశాలపై వివరిస్తున్న రమణమ్మ

## మహిళా కళాశాలలో వర్క్ షాప్

**ప్రజశక్తి - చీరాల**

యార్లగడ్డ అన్నపూర్ణాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రవణమ్మ ప్రారంభించారు. ఈ వర్క్ షాప్‌లో విద్యార్థులకు పనికిరాని వాటర్ బాటిల్స్, గ్లాస్ బాటిల్స్, పేపర్స్, ట్యూబ్ లైట్లు తిరిగి ఎలా ఉపయోగకరంగా వినియోగించుకోవాలో వివరించారు. మొక్కలు, రకరకాల వస్తువులను తయారు చేసె విధానం వివరించారు. జంపులు శాస్త్రం విభాగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఎన్ అంకమ్మ, ఇ రామరాజు పాల్గొన్నారు.

# 'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేయాలి

### కలెక్టర్ రంజిత్‌బాషా


మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశం హాలులో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని డిసెంబరు 15వ తేదీ నుండి ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామ, వార్డు స్థాయిలో 5 రోజుల పాటు, మండల స్థాయిలో 12 రోజుల పాటు, నియోజకవర్గ స్థాయిలో 5 రోజుల పాటు, జిల్లా స్థాయిలో 7 రోజుల పాటు, రాష్ట్ర స్థాయిలో 5 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జనవరి 26వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో 5 రకాలు క్రికెట్, బాల్ బాట్మింటన్, వాలీబాల్, కబడ్డి ఆటలు నిర్వహించాలన్నారు. క్రీడలు నిర్వహించడానికి అవసరమైన గ్రౌండ్స్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. క్రీడాకారులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ఆయన చెప్పారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో 15 సంవత్సరాలు నిండిన వారు క్రీడల్లో పాల్గొనవచ్చున్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, అదనపు జిల్లా ఎస్.పి మహేష్, డి.ఆర్.డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్‌రావు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, పౌర సరఫరాల శాఖ డి.ఎస్.ఓ విలియమ్స్, డి.ఎం శ్రీలక్ష్మి, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# మరోసారి మోసగించేందుకు బస్సుయాత్ర

### ఒంగోలులో నల్ల బెలూన్లతో టిడిపి నిరసన


నల్ల బెలూన్లతో నిరసన తెలుపుతున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలను మరో సారి మోసగించేందుకు వైసిపి సామాజిక సాధికార బస్సుయాత్ర చేపట్టిందని టిడిపి నేతలు విమర్శించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆదేశాలమేరకు వైసిపి ప్రభుత్వం చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రను ఖండిస్తూ ఒంగోలులోని నియోజకవర్గ టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద బుధవారం నల్ల బెలూన్లతో నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో చుండి శ్యామ్, ఎద్దు శశికాంత్ భూషణ్, పి హర్షయ్య రాజ్, బండారు మదన్, నాళం నరసమ్మ, జగన్నాధం రామారావు, టి రమాదేవి, షేక్ అన్వర్ బాషా, టి రమాదేవి, షేక్ ఆరిఫా, బీరం అరుణ, నాపూరి కుమార్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట రుణాల లక్ష్యాలపై దృష్టి

### బ్యాంకర్లకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

లక్ష్యానికి అనుగుణంగా పంట రుణాలు మంజూరు చేయడంపై బ్యాంకులు దృష్టి పెట్టాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో ఆయన అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్షా కమిటీ సమావేశం బుధవారం జరిగింది. వివిధ రంగాలకు రుణాల మంజూరు విషయంలో ఎస్ఎల్‌బిసి, జిల్లా కమిటీ నిర్దేశించిన లక్ష్యం, ఇప్పటివరకు రుణాల మంజూరు తీరుపై ఈ సందర్భంగా ఆయన సమీక్షించారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సెప్టెంబరు నెలాఖరుకి 83.59 శాతంతో రూ.4055 కోట్ల రుణాలు మంజూరు చేశామని అధికారులు చెప్పగా, రైతుల అవసరాలకు తగినట్లుగా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులకు కూడా రుణాల మంజూరుకు బ్యాంకులు ప్రాధాన్యం ఇవ్వాలని, రుణాల మంజూరులో ఎదురవుతున్న సమస్యలపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీని నియమిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలకు సెప్టెంబరు నెలాఖరు నాటికి లక్ష్యంలో 57 శాతమే రుణాలు మంజూరు చేయడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో ఎల్‌డిఎం అబ్దుల్ రహీం, నాబార్డు డిడిఎం రవికుమార్, వ్యవసాయ శాఖ ఏడీ వివి రమేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బేబీ రాణి, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# 24న దొనకొండలో స్పందన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్పందన కార్యక్రమం ఈ నెల 24న దొనకొండలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ప్రతి శుక్రవారం మండలంలో స్పందన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ నెల 24న దొనకొండలో రైల్వే ఇనిస్టిట్యూట్‌లో జరిగే స్పందన కార్యక్రమంలో మండలంలోని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. దొనకొండలో జరిగే స్పందన కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ హాజరుకావాలని ఆదేశించారు.

# వైద్య కళాశాలలో పర్యవేక్షణ లోపమేనా?

- యువకులైనందున వారిపై అన్ని ప్రభావాలు...
- నిరంతర పరిశీలన.. మోటివేషన్ క్లాసులు కీలకం
- తల్లిదండ్రులూ.. రిమ్స్ అధికారులూ ఇద్దరూ ఆలోచిస్తేనే ఫలితం


కొట్టుకుంటున్న వైద్య విద్యార్థులు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒంగోలు రిమ్స్‌లో కాబోయే వైద్యుల కొట్లాట వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో పెద్ద చర్చగా మారాయి. డాక్టర్లు కూడా ఇలా కొట్టుకుంటారా? అని కామెంట్లు పెడుతున్నారు. వీధిరౌడీల్లా ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ తీవ్రంగా గాయపడ్డారు. ఇప్పటికే పోలీసులూ రంగప్రవేశం చేశారు. రిమ్స్ అధికారులూ బాధ్యులను గుర్తించి వారిపై వేటు వేశారు. 15 మందిని సస్పెండ్ చేశారు. అయితే ఈ గొడవలకు కారణాలు ఏమిటి? అక్కడ ఏం జరుగుతోంది? అనే అంశాలను పరిశీలిస్తే కొన్ని నెలలుగా అక్కడ సాగే జల్సా నుంచే ఈ గొడవలు వచ్చాయని తెలుస్తోంది. వైద్యవిద్యార్థులకూ, ఇతర విద్యార్థులకు చాలా వ్యత్యాసం ఉంటుంది. వీరికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. పైగా మాకు అన్నీ తెలుసు అనే భావన కూడా సహజంగానే వైద్య విద్యార్థుల్లో కనిపిస్తుంటుంది. అయితే వీళ్లు యువకులే. సమాజంలోని అన్ని ప్రభావాలూ వీరిపై పడతాయి. గుంపుల్లో కలిసిపోతారు. అలా ఎప్పుడు జరుగుతుందంటే వారిపై సరైన పర్యవేక్షణ లేనప్పుడే.. ఇప్పుడూ ఇదే లోపం కనిపిస్తోంది. వైద్యకళాశాలలో సరైన పర్యవేక్షణ లేదని స్పష్టమవుతోంది. మెడికల్ కాలేజీ నిర్వహణ అంటే ఎన్ని రూ.కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించాలో వీళ్లకు అంతగా బోధపడటం లేదు. రిమ్స్‌కు అనుబంధంగా సర్వజన ఆసుపత్రి నడుస్తోంది. ఇక్కడకు ఎక్కువ మంది పేదలే వస్తుంటారు. వీరి నుంచే ఇక్కడ చదివే వైద్యులు కూడా వైద్యఅనుభవం గడించాలి. ఇంతటి ప్రాధాన్యతలున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో చదివే విద్యార్థులు ఎలా ఉండాలి? ఎలా నడుచుకోవాలి? ఎంత బాధ్యతగా ఉండాలి? ఇతరులకు ఎంత ఆదర్శంగా నిలవాలి? అనేది ఆలోచించడం లేదు. వీధిరౌడీలుగా మారిపోయారు. రెండు గ్రూపులుగా మూడో ఏడాది విద్యార్థులు చీలిపోయారు. హాస్టల్ నిర్వాహణలో రెండు గ్రూపుల మధ్య తగాదాలు వచ్చాయనే చర్చను అధికారులు తెరపైకి తెచ్చారు. వారి ఆలోచన కూడా ఉన్నతంగానే ఉంది. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని అక్కడ జరిగిన కొట్లాట తీవ్రతను తగ్గించారు. ఇందులో తప్పిదం ఏమీలేదు. అయితే అక్కడ జరిగే వాటిపై చుట్టుపక్కల ప్రజల్లో పెద్ద చర్చ సాగుతోంది. హాస్టల్లో జరగరానివి కూడా జరుగుతున్నాయని, విద్యార్థులు దారి తప్పుతున్నారనే ప్రచారం లేకపోలేదు. ఇప్పటికైనా రిమ్స్ ఉన్నతాధికారులు ఆలోచించాలి. స్పష్టంగా పర్యవేక్షణ లోపం కనిపిస్తోంది. వారిని దారిలో పెట్టాల్సిన అవసరం తల్లిదండ్రులపైనా ఉంది. నిఘా పెంచాలి. అక్కడ ఏం జరుగుతున్నాయో వాటిపై కఠినంగా ఉండాలి. యువతగా ఉన్నందున వైద్య విద్యార్థులపైనా సమాజంలోని అన్ని రకాల ప్రలోభాలూ ఉంటాయని వ్యక్తిత్వ వికాస నిపుణులు వెల్‌విషర్ శంకర్ అభిప్రాయపడ్డారు. వారికి భావిజీవితం, వ్యక్తిగత అభివృద్ధిపై మోటివేషన్ క్లాసులు కూడా అప్పుడప్పుడూ అవసరమని భావించారు. ఏదేమైనా రిమ్స్‌పై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

### కొట్లాటపై విచారణ కమిటీ

**ఒంగోలు కలెక్టరేట్:** రిమ్స్ వైద్య కళాశాలలో మూడో సంవత్సరం వైద్య విద్యార్థుల మధ్య జరిగిన కొట్లాటపై ఐదుగురు సభ్యులతో కమిటీని వేశామని, 15 రోజులలో నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.ఏడుకొండలరావు తెలిపారు. ప్రస్తుతం ఈ ఘటనలో ప్రమేయం ఉన్న వారిని గుర్తించి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు హాస్టల్, కళాశాల నుంచి సస్పెండ్ చేశామన్నారు.

# మహాపడావ్ ధర్నా కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షకుల పట్ల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ విజయవాడలో ఈనెల 27, 28 తేదీలలో జరిగే మహా పడావ్ ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో బుధవారం కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి తంగిరాల మహేష్, నగర అధ్యక్షులు సిహెచ్ రాంబాబు, నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, ఎస్‌డి హుస్సేన్ పాల్గొన్నారు.

# 6 శాతానికి దిగజారిన పేదరికం

- సామాజిక విప్లవకారుడు జగన్
- ఆంగ్ల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది..
- మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్ వెల్లడి



మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

గత ప్రభుత్వ హయాంలో 12 శాతంగా ఉన్న పేదరికం ఇప్పుడు మన రాష్ట్రంలో ఆరుశాతానికి దిగజారిందని, ఇది జగన్‌మోహన్‌రెడ్డి సాధించిన ఘనత అని రాష్ట్ర మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్ తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర ఒంగోలు వచ్చిన సందర్భంగా బుధవారం స్థానికంగా ఓ ప్రయివేటు హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అన్ని రకాల పథకాలలో తగిన ప్రాధాన్యత ఇచ్చి వారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు వెళ్లేందుకు పాటుపడుతున్న సామాజిక విప్లవకారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఆంగ్ల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి పిల్లల భవిష్యత్తుకు గట్టి పునాదిని నిర్మిస్తోందని తెలిపారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో అనేక సామాజిక సంస్కరణలు అమలు చేసి అన్ని రంగాల్లో సాధికారిత సాధించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రకాశం జిల్లాలో బాలినేని శ్రీనివాసరెడ్డికి రెండో విడతలో మంత్రి పదవి ఇవ్వకుండా దళితుడినైన తనకు మంత్రి పదవి ఇచ్చి సామాజిక సాధికారితకు జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. ఈ విషయంలో బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా ఒక అడుగు వెనక్కి తగ్గి దళితుల పక్షాన నిలిచారని పేర్కొన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన విధంగా మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అన్ని రకాల వాగ్దానాలను నవరత్నాలు పథకాల ద్వారా ప్రజలకు అమలు చేసి చూపించిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒంగోలు నగరంలో బీసీలలో ఉండే ప్రధాన కులాలకు ఆరామక్షేత్రాలు నిర్మిస్తున్నామని తెలిపారు. తాము ఒంగోలులో పంపిణీ చేయబోయే ఇళ్ల పట్టాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారే అధికంగా ఉన్నారని తెలిపారు. విలేకర్ల సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లు, డైరెక్టర్‌లు పాల్గొన్నారు. ముందుగా ఒంగోలు నియోజకవర్గంలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రముఖులతో నోవాసిస్ హోటల్‌లో వైసిపి ఐదు జిల్లాల కో ఆర్డినేటర్, ఎంపీ విజయసాయిరెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు సమావేశం నిర్వహించారు. సామాజిక సాధికార బస్సు యాత్రపై, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించారు.